తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

ఆదివారం 14.09.2025 | సంపుటి :12 సంచిక : 56 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## భారత్‌పై వడ్డింపులకు జీ7 దేశాలు రైట్ రైట్?



ఫలించిన ట్రంప్ ఒత్తిడి

టారిఫ్‌ల విధింపునకు సభ్య దేశాల సమ్మతి?

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్ చైనాలపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య సుంకాల విధింపుపై చర్చ జరిగింది. ఈ చర్చకు సంబంధించిన విషయాలను అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. "ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి నిజంగా కట్టుబడి ఉంటే.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకురావాలని యూఎస్ వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ పిలుపునిచ్చారు. ఇందుకోసం మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై సుంకాలు విధించాలంటూ మిగతా 2లో..

## భారత్‌పై సుంకాలు.. మాకు సవాలే

ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు



2లో..

## కృష్ణాజలాల్లో సింహభాగం తెలంగాణదే..

### నీటి వాటాల్లో బలంగా వాదనలు వినిపించండి: సీఎం రేవంత్

- కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది
- కేసీఆర్ ప్రభుత్వం ఉదాసీనతతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయింది
- దీంతో శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం వచ్చింది
- ఈ విషయాలన్నీ ట్రైబ్యునల్ ముందు వివరించాలి
- నీటిపారుదల శాఖ నిపుణులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం

హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటి వాటాలో ఒక చుక్క నీరు కుడా మిగతా 2లో..



నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.చిత్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్, సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ కె, వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కృష్ణా జలాల్లో 71% వాటా మనదే..

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నాం

నేనే స్వయంగా సమవేశంలో పాల్గొంటా

తాగు,సాగు నీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు

65% తెలంగాణా ప్రాజెక్టులకు కేటాయించాలని ఇప్పటికే కృష్ణాబోర్డు ముందుంచాం : మంత్రి ఉత్తమ్



2లో..

## మావోయిస్టు అగ్రనేత, కిషన్‌జీ సహచరి సుజాతక్క లొంగుబాటు



స్వగ్రామం గద్వాల జిల్లా పెంచికలపాడు

### అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలోకి..

### రూ.25 లక్షల రివార్డు ఇస్తున్నాం : డీజీపీ



సుజాతక్కకు రూ. 25 లక్షల రివార్డు అందిస్తున్న డీజీపీ జితేందర్

హైదరాబాద్(జనంసాక్షి)మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నారు. 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్న ఆమెపై రూ.కోటి రివార్డు ఉంది.సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. "ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్‌ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క మిగతా 2లో..

## స్కూల్లోనే డ్రగ్స్ తయారీ

### పట్టుకున్న పోలీసులు



ఓ వైపు పాఠశాల నడిపిస్తూనే మరో మత్తుపదార్థాల తయారీ

సికింద్రాబాద్ పాతబోయిన్‌పల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో వెలుగు చూసిన ఘటన

హైదరాబాద్(జనంసాక్షి):మహానగరంలో ఏకంగా పాఠశాలలో మత్తు పదార్థాల తయారీ కలకలం రేపింది. ఒకవైపు పాఠశాల నడుపుతూనే మరో వైపు అదే పాఠశాలలోని రెండో అంతస్తులో మత్తు మందు తయారీ కర్మాగారం కూడా కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ పాతబోయిన్‌పల్లిలోని మేధా ప్రైవేటు పాఠశాలలో అల్ప్రాజోలం తయారీ కేంద్రం వెలుగు చూసింది. ఈగల్ బృందం పోలీసులు పాఠశాలపై దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. పక్కా సమాచారంతో పోలీసులు బృందాలుగా ఏర్పడి పాఠశాలపై దాడి చేశారు. రెండంతస్తుల భవనంలో పాఠశాల కొనసాగుతుండగా.. రెండో అంతస్తులో అక్రమ దందా కొనసాగుతోంది. ఒక వైపు ఉన్న రెండు గదుల్లో పాఠశాల మిగతా 2లో..

## ఘర్షణలు జరిగి రెండేళ్ల తర్వాత పర్యటనలా?



మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..

మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. మిగతా 9లో..

## శాంతియుత వాతావరణంతోనే అభివృద్ధి సాధ్యం

దేశానికి మణిహారం మణిపూర్ • రాష్ట్రాన్ని దేశంతో అనుసంధానం చేస్తాం: మోదీ

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం • మణిపూర్ అల్లర్ల బాధితులకు ప్రధాని పరామర్శ



### జీఎస్టీ సవరణలతో దేశ ప్రజలకు మేలు

2లో..

ధరల తగ్గుదలతో వారిపై ఆర్థిక భారం తగ్గుతుంది:మోదీ

ఇంఫాల్(జనంసాక్షి):మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోదీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్య పడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గం లో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. మిగతా 2లో..



## సొంతింటి కలను కాపాడేందుకు 'ప్రత్యేకనిధి'

### ఏర్పాటు చేయాలని కేంద్రానికి సుప్రీం సూచన

న్యూఢిల్లీ(జనంసాక్షి):పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది.ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేకనిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించింది.నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు మిగతా 2లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

జనం తీర్పు కోరుదాం • కేటీఆర్ డిమాండ్

### 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రాబోతున్నాయని జోస్యం



గద్వాల(జనంసాక్షి): పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని..ఆ తర్వాత ప్రజా తీర్పు కోరదామని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 8 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గట్టు ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం దాదాపు పూర్తి చేసిందని, అలాంటి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. జోగులాంబ జిల్లా గద్వాలలోని తేరు మైదానంలో నిర్వహించిన 'గద్వాల గర్జన' బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. గద్వాలను జిల్లా కేంద్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు."రైలు కింద తలపెడతాను కానీ, పార్టీ మారబోనని గతంలో కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఇప్పుడేమో అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు చెప్పారు. ఆయన పార్టీ మారుతున్నది.. నియోజకవర్గ అభివృద్ధి కోసమా..? సొంత అభివృద్ధి కోసమా? పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయి. పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు చాలా సీరియస్‌గా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ఎన్నికలకు రావాలి. మిగతా 2లో..

కాళేశ్వరం కేసు సిబిఐకి అప్పజెప్పినా

## కేంద్రంలో మౌనమెందుకు?

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై రాహుల్ ఎందుకు మాట్లాడాలి?

కేటీఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్



హైదరాబాద్(జనంసాక్షి):ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే.. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా– ఈ కార్ రేసు కేసులో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, మిగతా 2లో..

అవసరమైతే ఎక్సైజ్ పోలీసులకు

## తుపాకులిస్తాం

### ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి: మంత్రి జూపల్లి



హైదరాబాద్(జనంసాక్షి): ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు–సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ–మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు.పట్టు–కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ– పెయిడ్ లిక్కర్‌ను పట్టు–కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మిగతా 2లో..

## గ్రూప్-1పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

దీనిపై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదు: హరీశ్ రావు

సిద్ధిపేటబ్యూరో(జనంసాక్షి): గ్రూప్ -1పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఆర్‌ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి మిగతా 2లో..

# మావోయిస్టు అగ్రనేత, కిషన్‌జీ సహచరి సుజాతక్క లొంగుబాటు

బయ టికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారు" అని జితేందర్ తెలిపారు.వ్యక్తిగత నేపథ్యం.. పద్మావతికి ప్రస్తుతం 62 సంవత్సరాలు. ఆమె జోగులాంబ గద్వాల్ జిల్లా, గట్టు మండలం, పెంచికల్పాడు గ్రామానికి చెందినవారు. తండ్రి తిమ్మారెడ్డి వ్యవసాయదారుడు, గ్రామ పోస్ట్‌మాస్టర్‌బీ 1983లో మరణించారు. తల్లి వెంకమ్మ గృహిణి. ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు.

ఉద్యమంలోకి ఎంట్రీ ..

1982లో గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు ఆమె ఉద్యమంలోకి ప్రవేశించారు. బంధువులు పటేల్ సుధాకర్ రెడ్డి, పోతుల సుదర్శన్ రెడ్డి, సుగుణ ప్రభావంతో మొదట గ్రామ ప్రచారకర్తగా పనిచేశారు. తరువాత జన నాట్య మండలిలో చేరి గద్దర్, మాల సంజీవ్‌లతో కలిసి కొంతకాలం పనిచేశారు హైదరాబాద్‌లోని కోఠి పీస్ బుక్ సెంటర్‌లో పనిచేసే సమయంలో మావోయిస్టు సీనియర్ నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీని కలుసుకున్నారు. 1984లో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. 1987లో దండకారణ్యంలో కార్యకలాపాలు ప్రారంభించారు. ఈ దంపతులకు ఒక కుమార్తె ఉంది. 2011లో పశ్చిమ మిద్నాపూర్ (పశ్చిమ బెంగాల్)లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కిషన్‌జీ మరణించారు. ఆమె కోయ భాషా పత్రిక 'పెథూరి' సంపాదకురాలిగా కూడా పనిచేశారు. 2025 మేలో ఆరోగ్యం క్షీణించడంతో సంస్థ నుండి బయటికి రావాలని నిర్ణయం తీసుకున్నారు. సీనియర్ నాయకుడు పుల్లూరి ప్రసాదరావు ద్వారా కేంద్ర కమిటీకి తన నిర్ణయాన్ని తెలియజేశారు. ఆమెపై ఉన్న రూ.25 లక్షల రివార్డు ఇప్పుడు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందజేయబడింది. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. సుజాతక్క లొంగుబాటు రాష్ట్ర వ్యతిరేక మావోయిస్టు విధానానికి ఒక నైతిక విజయం అన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 404 మంది మావోయిస్టు క్యాడర్‌లు లొంగిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక డివిజనల్ కమిటీ సెక్రటరీ, ఎనిమిది డివిజనల్ కమిటీ సభ్యులు, 34 మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు పార్టీలో తెలంగాణకి చెందిన వారు 78 మంది ఉన్నారని.. ప్రస్తుతం ఉన్న 15 మంది కేంద్ర కమిటీ సభ్యుల్లో 10 మంది తెలంగాణకు చెందినవారు ఉన్నారని స్పష్టం చేశారు. పోలీసులకు మావోలు లొంగిపోవాలంటే ఒక ప్రాసెస్ ప్రకారం జరుగుతుందని వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 10 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని వివరించారు.

## స్కూల్లోనే డ్రగ్స్ తయారీ

నిర్వాహకుడు జయప్రకాష్‌గౌడ్ అల్ర్పాజోలం తయారీ యంత్రాలతో మొత్తం వ్యవహారం నడిపిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. రెండేళ్ల క్రితం నుంచి పాఠశాలను జయప్రకాష్ గౌడ్ నిర్వహిస్తున్నట్టు తేలింది. ఉదయం సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా పాఠశాల కొనసాగుతుం డగా...పాఠశాల ఆవరణలోనే మరో రెండు గదుల్లో అల్ఫాజోలం తయారీ నిర్వహిస్తున్నట్టు ఈగల్ బృందం దాడుల్లో బయటపడింది. ముడిసరుకు రసాయన దుకాణాల్లో కొనుగోలు చేసి తీసుకువచ్చి ఆరు నుంచి ఏడు సార్లు ప్రాసెస్ చేసి అల్ర్పాజోలంను తయారు చేస్తున్నట్టు గుర్తించారు. ప్రస్తుతం పాఠశాల పదో తరగతి వరకు సాగుతోంది. అయితే చుట్టు పక్కల నివసించే వారికి కూడా ఎటువంటి అనుమానం రాకుండా గుట్టు చప్పుడు కాకుండా దందా కొనసాగుతోంది. విషయం బయటపడడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు పాఠశాల నుంచి రూ.20 లక్షల నగదుతో పాటు కోటి రూపాయల విలువైన 7 కిలోల అల్ర్పాజోలం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్టు చేసినట్టు తెలిపారు. నిందితులు అల్ఫోజోలంతో పాటు ఇంకా ఏమైనా మత్తు పదార్థాలు తయారు చేస్తున్నారా? అనే కోణంలో ఈగల్ బృందం ఆరా తీస్తోంది. ఏకంగా పాఠశాల నిర్వహకుడే అక్రమ దందా చేయడం వెలుగులోకి రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఏమి చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు.

## భారత్‌పై వడ్డింపులకు జీ7 రెడీ?

అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఉద్ఘాటించారు. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. ఈ క్లిష్ట సమయంలో అమెరికాతో కలిసి ఈ దేశాలు కూడా నిర్ణయాత్మక చర్యలు చేపడుతాయని ఆశిస్తున్నాం" అని జామిసన్ గ్రీర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య(ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

## భారత్‌పై సుంకాలు.. మాకు అతి పెద్ద సవాల్

ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్(జనంసాక్షి):** భారత్‌పై సుంకాల విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై 50 శాతం సుంకం విధించడం అంత తేలికైన విషయం కాదని చెప్పుకొచ్చారు.ఈ అతి పెద్ద చర్య కారణంగానే భారత్, అమెరికా మధ్య విభేదాలు వచ్చాయని తెలిపారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై కొత్త చర్చ ప్రారంభమైంది. భారత్‌పై సుంకాలను తగ్గిస్తారా? అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రష్యాకు భారత్ అతి పెద్ద చమురు వినియోగదారు. రెండు దేశాల మధ్య ఎంతో మిత్రుత్వం ఉంది. రష్యాపై చర్య తీసుకునేందుకు భారత్‌తో విభేదానికి మేము సిద్ధమయ్యాం. రష్యా నుంచి చమురు కొంటున్నారు అనే కారణంతోనే భారత్‌పై నేను భారత్‌పై 50 శాతం సుంకం విధించాను. అది చాలా పెద్ద చర్య. దీంతో భారత్‌తో విభేదాలు వచ్చాయి. అయినా నేనా చర్య తీసుకున్నాను. ఇలాంటి ఎన్నో పనులు చేశాను. కేవలం ఇది మాకు మాత్రమే సమస్య కాదు. యూరప్‌కు సైతం ఇదే ప్రధాన సమస్యే' అని చెప్పుకొచ్చారు.ఇదే సమయంలో పాత పాటే మళ్లీ పాడారు. తాను అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్-పాక్ ఘర్షణ సహా ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఏడు యుద్ధాలను తాను నివారించినట్టు ట్రంప్ తెలిపారు. కాంగో, రువాండా మధ్య గత 31ఏళ్లుగా కొనసాగుతున్న యుద్ధాన్ని తానే పరిష్కరించానని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పరిష్కరించలేని యుద్ధాలను నేను పరిష్కరిస్తాను ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

కాంగ్రెస్ నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. గ్రూప్-1 ఉద్యోగాలు కూడా అమ్ముకున్నారు. రాష్ట్రం దివాళా తీసిందని సీఎం అంటే..ఎవరైనా అప్పు ఇస్తారా? ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక పోరాటంలో భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుంది" అని కేటీఆర్ అన్నారు.

# కృష్ణాజలాల్లో సింహభాగం తెలంగాణదే



వదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనా లను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.సీఎంతో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ. ఎన్.సి అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్‌రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవం తమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసం పూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచా లని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంటన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్‌కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డి పాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోం దని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్?కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు.

## కృష్ణా జలాల్లో 71శాతం వాటా మనదే..

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తా మని తెలిపారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు విని పిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రైబ్యునల్ కు సమర్పిం చామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవి డుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీఎంసీల నీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## అవసరమైతే ఎక్సైజ్ పోలీసులకు తుపాకులిస్తాం

వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచా రం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసు కోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణ లను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాల న్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టు-కున్నామని వివరించారు.

## కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పినా కేంద్రంలో మౌనమెందుకు?

నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## సొంతింటి కలను కాపాడేందుకు 'ప్రత్యేకనిధి'

ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాం గం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతా యని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచి పోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకు నేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు.

**గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం**

పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వమన్నారు.

# శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

## జీఎస్టీ సవరణలతో దేశ ప్రజలకు మేలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. "2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారింది" అని అన్నారు.తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హొటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారు. ఆ తర్వాత చురాచాంద్‌పుర్‌లో రూ.7,300 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## కుమురంభీం జిల్లాలో విషాదం



### నీటి మడుగులో పడి.. నలుగురి మృతి

**వాంకిడి(జనంసాక్షి):**

కుమురంభీం జిల్లా వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నీటి మడుగులో పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, శవపరీక్ష కోసం తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. పొలం వద్ద పని చేస్తూ నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. మునిగిపోతున్న చిన్నారులను రక్షించేందుకు మహిళ వెళ్లారు. ఈ ప్రమాదంలో మహిళ, ఆమె కుమారుడితోపాటు వేర్వేరు కుటుంబాలకు చెందిన 9 ఏళ్ల వయస్సున్న ఇద్దరు బాలికలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

SRI SADGURU BANDAYAPPA SWAMY B.Ed. COLLEGE
Bichkunda (V&M), Dist: KAMAREDDY-503306, Ph.No.9490120254
'B' CATEGORY SEATS IN B.Ed. COURSE 2025-27
Applications are invited from eligible candidates for admission into B.Ed. Course under 'B' Category for the academic year **2025-27** on or before 20/09/2025.
**Eligibility:** B.A./B.Com./B.Sc. or any equalant course with 50% marks or B.Tech. with 55% marks. (SC/ST/BC/PHC candidates with 40% of marks are eligible)
Sd/- Secretary/Correspondent

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY



# గరియాబంద్ ఎన్‌కౌంటర్ బూటకం

- తెలంగాణ పౌరహక్కుల సంఘం



హైదరాబాద్ (జనంసాక్షి) : ఛత్తీస్‌ఘడ్ గరియాబంద్ ఎన్‌కౌంటర్ బూటకమని తెలంగాణ పౌరహక్కుల సంఘం నాయకులు వెల్లడించారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ పౌరహక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, కార్యవర్గ సభ్యులు రఘునాథ్, పురుషోత్తం, లింగన్న, హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు డి.హన్మంతరావు, ప్రొఫెసర్ రాజారం మాట్లాడారు. మధ్యభారతంలో 21 నెలలుగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండ ఇప్పటికే 72 ఎన్‌కౌంటర్లు 670 మంది వరకు హత్యకు గురయ్యారని, ఇందులో మావోయిస్టుల కన్నా ఆదివాసీలే ఎక్కువగా ఉన్నారని, సెప్టెంబర్ 11, 2025 నాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించినట్లుగా చెబుతున్నారని, ఇందులో కేంద్ర కమిటీ సభ్యులు మోడెం బాల కృష్ణతో పాటు ఒరిస్సా రాష్ట్ర కమిటి సభ్యుడు పాండు ఉన్నట్లుగా పోలీసు అధికారులు ప్రకటించారని తెలిపారు. ఇప్పటికే మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు చలపతి, వివేక్, శర్మ, గౌతమ్, మధు, జయ, రూపేష్, నీతి, కార్తీక్, చైతె, గొట్టు, సత్యం, అలోక్, పాపన్న, ఎగువలపు మల్లయ్య, భాస్కర్, జగన్, అరుణ, విజయ్‌లు హత్యగావించబడ్డారు. మావోయిస్టు పార్టీకి చెందిన 366 మంది మరణించినట్లుగా వారిచ్చిన ప్రకటనలో మనకు తెలుస్తోందని పేర్కొన్నారు. విప్లవోద్యమంపై ఆదివాసీ ఉద్యమాలపై అణచివేత 1990 నుండి కొనసాగుతున్నదని, అందులో భాగంగానే 1992 జన్‌జాగరణ్ అభియాన్, 2005 సల్వాజుడుం, 2009 ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2017 ఆపరేషన్ సమాధాన్, 2022 ఆపరేషన్ ప్రహార్, 2024 నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో విచ్చలవిడిగా ఎన్‌కౌంటర్ పేరుతో హత్యాకాండ కొనసాగుతుంది. ఇది 2026 మార్చి 31 మావోయిస్టు నిర్మూలన పేరుతో కొనసాగుతున్న హత్యాకాండ, ప్రజాస్వామిక దేశంలో రాజ్యాంగం అమలు కాబడుతున్న స్థితిలో ఏ ఒక్కరి జీవించే హక్కును కూడా ఎన్‌కౌంటర్ పేరుతో అణచివేస్తే స్థితి ఉండకూడదని, కానీ ఆ స్థితి లేకుండా 21 నెలలుగా ప్రకటించి మరీ హత్య చేస్తున్న మోడీ అమిత్‌షాల నిరంకుశ హత్యాకాండ వైఖరిని మనందరం ప్రశ్నించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇదే గరియాబంద్‌లో జనవరి 21, 2025న కులారిఘాట్ ఎన్‌కౌంటర్‌లో 16 మందిని హత్య చేశారని, అందులో చలపతి అనే కేంద్ర కమిటి సభ్యుడు ఉన్నాడని, అతను కూడా రెండు చంకల క్రింద రెండు కర్రలు పెట్టుకొని నడిచే స్థితిలో ఉన్నాడని, మోడం బాలకృష్ణ కూడా 9 నెలలగా అనారోగ్యంలో ఉన్న స్థితిని కనిపెట్టి పట్టుకొని ఇతనితోపాటు 10 మందిని పట్టుకొని గరియాబంద్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లుగా ప్రకటిస్తున్నదని, ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని పౌరహక్కుల సంఘం ప్రకటిస్తుందని తెలిపారు. 50 ఏండ్లుగా ఇదే విధానాన్ని అన్ని ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని, ఇప్పటికైనా ఈ కగార్ ఎన్‌కౌంటర్ హత్యాకాండను ఆపాలని, అన్ని ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అఖిల భారత స్థాయిలో ఏర్పడ్డ శాంతి కమిటీని గుర్తించి శాంతి చర్చలు జరిపి కగార్ హత్యాకాండను వెంటనే ఆపివేయాలని అదే ప్రజాస్వామ్యంలో పరిణితి పొందిన విధానంగా గుర్తించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూనే ప్రజాస్వామిక వాదులందరూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి శాంతి చర్చలు కొనసాగించాలని ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

# ఆగని పోడు రగడ

## పెరిగిన ఉద్రిక్తతలు

- లింగాపూర్ ఫారెస్ట్ లో మళ్ళీ షురూ
- ఫారెస్ట్ లో మొహరించిన 200మందికి పైగా ఫారెస్ట్, పోలీస్ సిబ్బంది
- ఫారెస్ట్ లోకి మీడియాను అనుమతించని ఫారెస్ట్అధికారులు
- గిరిజనుల అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట ఫారెస్ట్ రేంజ్ లో పోడు రగడ ఆగడం లేదు. లింగాపూర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పోడు జగడం మళ్ళీ షురూ అయింది.రెండు వందల మందికి పైగా ఫారెస్ట్, పోలీస్ సిబ్బంది ని అడవిలో మొహరించి గిరిజనులను అరెస్ట్ చేసి దండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.దండేపల్లి మండలం లోని దమ్మన్నపేట, మామిడిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజనులు గత మూడు నెలల నుండి లింగాపూర్ బీట్ దమ్మన్నపేట లోని 380 సర్వే నంబర్ రిజర్వు ఫారెస్ట్ భూమి ఆక్రమించి అక్కడే గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. మొక్కజొన్న, కంది, పత్తిలాంటి పంటను సాగుచేసుకుంటున్నారు. భూమి చదును చేస్తున్నా సమయంలో ఫారెస్ట్ అధికారులు చాలా సార్లు అడ్డుకొని కేసులు నమోదు చేసిన ఆక్రమిత స్థలాల నుంచి వెళ్ళలేదు. శుక్రవారం సాయంత్రం ఫారెస్ట్ సిబ్బంది పై గిరిజనులు దాడి చేశారని పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. అరెస్ట్ చేశారు. శుక్రవారం మహిళా గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్న ప్రాంతంలో సమీపంలోని వాగులో స్నానం చేస్తుండగా కొంతమంది ఫారెస్ట్ సిబ్బంది తమతో అసభ్యంగా ప్రవర్తించి దాడులకు దిగారని వారు ఆరోపించారు. దీనికి ప్రతిదాడిగా తమ మానప్రాణాలను కాపాడుకోవడానికి ప్రతిదాడి చేయాల్సి వచ్చిందని తమ ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదని వారు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు తమతో నీచంగా వ్యవహరిస్తున్నారని తమ గోడును పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఫారెస్ట్ సిబ్బందిపై దాడికి పాల్పడిన 14 మంది మహిళలను పోలీసులు బందోబస్తు మధ్య అరెస్టు చేసి దండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మీడియా కవరేజ్ కోసం వచ్చిన ప్రతినిధులను లోపలకు అనుమతించకపోవడంతో ఫారెస్ట్ అధికారుల వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టులు అక్కడే ఉన్న రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



# గ్రూప్-1పై జ్యూడీషియల్ ఎంక్వైరీ జరపాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాలరాసేలా, రాజ్యాంగబద్ధమైన బాధ్యత కలిగిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోపభూయిష్టంగా గ్రూప్-1 పరీక్షను నిర్వహించి, తప్పులతడకగా ఫలితాలను ప్రకటించింది. ఈ తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశాన్ని హైకోర్టు స్పష్టంగా ఇచ్చినా, ఆ తీర్పును గౌరవించడం పోయి, దాన్ని అమలు చేయమని అడిగిన విద్యార్థులపై ప్రభుత్వం దుర్మార్గంగా కేసులు పెట్టడం తీవ్రంగా ఖండనీయమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో శాంతియుత చర్చలకోసం వెళ్తే పోలీసులు అడ్డుకోవడం, ప్రజాస్వామ్య హక్కులను, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్‌ను ఖండిస్తూ వారిని అరెస్టు చేసి అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం పూర్తిగా అన్యాయం. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును కాపాడడానికి పెద్దఎత్తున జ్యూడీషియల్ ఎంక్వైరీ జరగాలి. పరీక్షలో జరిగిన లోపాలు, ప్రాసెస్ లాప్స్, రీవాల్యుయేషన్ లోపాలన్నింటిపైన పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులను బహిర్గతం చేయాలి. మహేందర్ రెడ్డి పాత్ర, బూర వెంకటేశం పాత్ర, టీజీపీఎస్సీలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం అన్నీ బయటకు రావాలి. విద్యార్థులు, నిరుద్యోగులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయకపోతే, పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ ప్రారంభించకపోతే, బీఆర్‌ఎస్ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడుతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

# వరంగల్ తూర్పు సమగ్రాభివృద్దే ధ్యేయం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ
- తూర్పు నియోజకవర్గం లో రూ.3 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ముందుగా వరంగల్ తూర్పులోని జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గ లో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ 50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫుర్ఖాన్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి): మహిళా మెడలో నుంచి గొలుసు దొంగతనం చేసి పారిపోయిన దొంగను అరెస్టు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని స్టేషన్ ఘన్పూర్ సిఐ జి వేణు తెలిపారు.ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ జఫర్గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన కుక్కల రాంబాబు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసా యం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా డు. గత ఏడాది నుండి మొబైల్ ఫోన్ లో ఆన్ లైన్ లో బెట్టింగులకు, చెడు అలవాట్లకు అలవాటు పడి ఆన్ లైన్ లో డబ్బులు పోగొట్టుకుని సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలు ప్రారంభించాడని అన్నారు. అదే క్రమంలో ఈ ఏడాది పిబ్రవరిలో స్టేషన్ ఘన్ పూర్ లో ఒక వ్యక్తి 70 వేల రూపాయలు బైక్ డిక్కీలో పెట్టుకుని కిరాణం షాపులోకి వెళ్లి వచ్చేసరికి అట్టి రూపాయలను దొంగిలించినాడని, సముద్రాల గ్రామానికి చెందిన భార్యాభర్తలు టీవీఎస్ ఎక్సెల్ పై స్వగ్రామము వెళుతుండగా విశ్వనాదపురం క్రాస్ రోడ్డు వద్ద మహిళ మెడలోని 1 లక్ష 20వేల రూపాయల విలువగల బంగారు పుస్తెల త్రాడు దొంగిచుకొని వెళ్ళినాడని తెలిపారు. శుక్రవారం స్థానిక మహిళ ఎస్ఐ మనీష ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనబడుతున్న వ్యక్తిని ఆపి ప్రశ్నించగా తాను కుక్కల రాంబాబు అని తాను చేసిన నేరాలన్నీ ఒప్పుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద జేబులో ఉన్న బంగారు పుస్తెల తాడు, నేరం చేయడానికివాడిన బైక్ ను పోలీసు లు స్వాధీనం చేసుకోవడంతో పాటు రాంబాబును జ్యుడీషియల్ కస్టానికి పంపినట్లు సిఐ తెలిపారు. సిఐ వెంట ఎస్ఐ లు వినయ్ కుమార్, మనిషా, పోలీస్ సిబ్బంది ఉన్నారు. దొంగను పట్టుకున్న పోలీసులను సీఐ వేణు అభినందించారు.

# తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

- ఆనాటి ఘట్టానికి 14 ఏళ్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్



హైదరాబాద్, సెప్టెంబర్13 (జనంసాక్షి) : తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. జైర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, జైర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

- హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ లక్ష్మణ్
- వరంగల్లో లోక్ అదాలత్ ప్రారంభం



వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) : జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, హైకోర్టు న్యాయమూర్తి- అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ ఉమ్మడి వరంగల్ జిల్లాకోర్టు లోని 10 కోర్టుల భవనం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ, పట్టాభి రామారావు, కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ మెంబర్లు, ఉమ్మడి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు కృషి చేయాలన్నారు. న్యాయమూర్తులు పాత సివిల్ కేసులపై దృష్టి సారించి, మధ్యవర్తిత్వం నిర్వహించి, కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బిల్డింగ్ ముందు మధ్యవర్తిత్వం ద్వారా జరిగే లాభాలు బ్యానర్ ను ఆవిష్కరించారు.

# యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

- మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్, సెప్టెంబరు13 (జనంసాక్షి) : రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు– మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్టలో భక్తులకు హైటెక్ - డిజిటల్ సేవలు

- టెక్నాలజీ సహకారం అందించిన కెనరా బ్యాంకు యాజమాన్యం
- భక్తులకు భగవంతుడిని మరింత చేరువ చేస్తున్న దేవాదాయ శాఖ




హైదరాబాద్ (జనంసాక్షి) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్టకు విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో ఈ రోజు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆరు కొత్త కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. సుమారు పది లక్షలు విలువతో యంత్రాలను భక్తుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ తమ సేవా కార్యక్రమంలో భాగంగా విరాళంగా అందించింది. ఈ కియోస్క్ యంత్రాలను భక్తులకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేశారు టెంపుల్ సిబ్బంది. అయితే, ఒక్కో యూనిట్ ఒక్కో విభాగంలో సహకారం అందించనున్నాయి.

మూడు యూనిట్లు ప్రసాదం విభాగంలో, ఒక యూనిట్ చౌల్ట్రీస్‌లో, ఒక యూనిట్ డోనార్ సెల్ వద్ద, ఒక యూనిట్ వ్రత మండపంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల యందు భక్తులు తమ అవసరమగు టికెట్లను క్యాష్లెస్ అనగా డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చు. ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల ద్వారా భక్తులు సులభంగా దర్శన టిక్కెట్లు, సేవలు, ప్రసాదాలు, వ్రతాలు మరియు ఇతర అనేక సేవలను పొందవచ్చు. దీని ద్వారా భక్తులు పెద్ద క్యూలలో నిలబడకుండా, సమయాలపై స్పష్టమైన సమాచారంతో, కౌంటర్ల వద్ద ఆలస్యం లేకుండా వెంటనే బుకింగ్ చేసుకోనుటకు, వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటరావు మాట్లాడుతూ కియోస్క్ యంత్రాల ప్రవేశపెట్టడం ద్వారా ఆలయ సేవల్లో ఆధునికీకరణ దిశగా ఒక కీలకమైన ముందడుగు వేసిందని అన్నారు. ఇవి భక్తుల అమూల్యమైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడంలో సహకరిస్తాయనీ, దీంతో భక్తులకు మరింత ఆనందదాయకం, పారదర్శకతతో కూడిన, ఇబ్బందులేని ఆధ్యాత్మిక అనుభవం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యాల అభివృద్ధి కోసం చేసిన ఈ గొప్ప సహకారానికి కెనరా బ్యాంక్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ, కమిషనర్ (అదనపు బాధ్యతలు) శైలజా రామయ్యర్, ఆలయ ఈవో వెంకటరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 సెప్టెంబర్ 2025

# గవర్నర్ల నిరంకుశాధికారమే సంఘ్ పరివార్ లక్ష్యం




*సుప్రీంకోర్టులో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముందర పది రోజుల పాటు జరిగిన రసవత్తరమైన విచారణ గురువారం ముగిసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి, న్యాయమూర్తులు జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఎఎస్ చందూర్కర్‌ల ధర్మాసనం జరుపుతున్న ఈ విచారణ దేశ రాజకీయ భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యత కలిగినది. తుది తీర్పు ఎప్పుడు ఎలా వెలువడినా అది దేశంలో గవర్నర్ల వ్యవస్థ పనితీరు మీద మాత్రమే కాదు, దేశపు సమాఖ్య స్వభావం మీదనే లోతైన ప్రభావం వేస్తుంది.*

**గవర్నర్ల** అధికారానికి పరిమితి ఉందా లేదా, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తలకిందులు చేసే అధికారం గవర్నర్‌కు ఉందా, గవర్నర్‌ను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భిన్నమైన రాజకీయ పక్షం చేతిలో ఉంటే, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధిపత్యం కోసం గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంటుంది గదా వంటి అనేక ప్రశ్నల కందిరీగల తుట్టెను ప్రస్తుతం విచారణ జరుగుతున్న కేసు కదిలిస్తు న్నది. విచారణా క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అటార్నీ జనరల్ వెంకటరమణి చేసిన వాదనలు వింటే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్నీ, సమాఖ్య స్వభావా న్నీ, ప్రజా స్వామ్యంలో ప్రతిపక్షాల పాత్రనూ తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రభుత్వాల మీద పెత్తనం చేయడానికి గవర్నర్లను పావులుగా వాడుకోదలచుకున్నదని అర్థమవుతుంది.

ఈ కేసుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా దాన్ని వివరంగా తెలుసు కోవలసి ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తన ఇష్టా రాజ్యంగా, తన రాజకీయ విశ్వాసాలను బట్టి గవర్నర్లను నియమించడం, రాష్ట్ర ప్రభుత్వం భిన్నమైన పార్టీదైతే, గవర్నర్ గా నియమించే వ్యక్తి ద్వారా రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి ప్రయత్నించడం దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. అసలు దేశంలో గవర్నర్ వ్యవస్థ అవసరమా అనే చర్చ కూడా జరిగింది. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల మీద కక్ష సాధించే సాధనంగా వాడుకుంటున్నదని, దుర్వినియోగం చేస్తున్నదని కూడా ఎన్నో చర్చలు జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన బిల్లును ఎన్నికైన ప్రజా ప్రతినిధు లు శాసనసభలో, శాసనమండలిలో చర్చించి, ఆమోదించిన తర్వాత కూడా గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుందని రాజ్యాంగ అధికరణం 200 నిర్దేశించింది. ఆ బిల్లును ఆమోదిస్తూ గవర్నర్ సంతకం పెట్టవచ్చునని, లేదా పునఃపరిశీలించమని కోరుతూ చట్టసభలకు తిరిగి పంపించవచ్చునని, లేదా అనుమతి ఇవ్వకుండా ఉండవచ్చునని, లేదా రాష్ట్రపతి పరిశీలకు పంపవచ్చు నని రాజ్యాంగం చెప్పింది. ఒకవేళ గవర్నర్ మార్పులు చేర్పులు సూచిస్తూ, పునఃపరిశీలించమని కోరుతూ వెనక్కి పంపితే ఆ మార్పులు చేర్పులు చేసి గాని, చేయకుండా గాని చట్టసభ మళ్లీ ఆమోదించి పంపితే అప్పుడిక గవర్నర్ దాన్ని ఆమోదించక తప్పదని కూడా రాజ్యాంగం చెప్పింది. ఈ మొత్తం అధికరణంలో గవర్నర్ ఒక బిల్లు మీద సంతకం పెట్టకుండా, ఆమోదించకుండా ఎంత కాలం ఉంచుకోవచ్చుననే కాల పరిమితి లేదు. "వీలైనంత త్వరగా" అనే మాట మాత్రమే ఉంది. అలాగే గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపితే రాష్ట్రపతి ఆ బిల్లును ఆమోదించ వచ్చు, లేదా ఆపి ఉంచవచ్చు అని అధికరణం 201 చెప్పింది. ఇక్కడ కూడా సమయ పరిమితి లేదు.

అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో కూడా గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగం విరివిగానే జరిగింది గాని భారతీయ జనతా పార్టీ పాలనలో ఆ దుర్వినియోగానికి అడ్డూ ఆపూ లేకుండా పోయాయి. భిన్నమైన రాజకీయ పార్టీల చేతిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడానికే ఏరికోరి సంఘ్ పరివార్ భావజాలపు వ్యక్తులను, ఆ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలను వ్యతిరేకించే వ్యక్తులను ఆయా రాష్ట్రాలకు గవర్నర్లుగా పంపడం పరిపాటి అయింది. రాజ్ భవన్‌లు రాజాకీయ కుతంత్రాలకు వేదికలు అయ్యాయి.

అలా డిఎంకెను ఇబ్బంది పెట్టడానికి తమిళనాడు గవర్నర్ గా కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఎన్ రవి ని నియమించింది. ఆయన తమిళనాడు శాసనసభ నవంబర్ 2020 నుంచి ఏప్రిల్ 2023 వరకు ఆమోదించిన పదమూడు బిల్లులలో పది బిల్లుల మీద ఉలుకూ పలుకూ లేకుండా నెలలూ సంవత్సరాలూ గడుపుతూ వచ్చారు. ఆమోదించలేదు, తిరస్కరించనూ లేదు, మార్పులు చేర్పులు సూచిస్తూ వెనక్కి పంపనూ లేదు. రాజ్యాంగం నిర్ణీత వ్యవధిలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించలేదు గనుక తాత్సారమే ఏకైక మార్గంగా ప్రవర్తించారు. ఒకసారి గవర్నర్ నుంచి ఎటు వంటి సమాధానమూ రాకపోయాక తమిళనాడు శాసనసభ అవే బిల్లులను మరొకసారి ఆమోదించి పంపింది. అప్పుడు తప్పనిస్థితి లో గవర్నర్ వాటిని రాష్ట్రపతి పరిశీలకు పంపుతున్నానని అన్నారు. అక్కడా అవి ముందుకు కదలలేదు.

ఈ వ్యవహారం మీద తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించగా, సుప్రీం కోర్టు ద్విసభ్య దర్మాసనం జస్టిస్ జె బి పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ లు 2025 ఏప్రిల్ 8న ఒక చరిత్రాత్మకమైన, సంచలనాత్మకమైన తీర్పు ఇచ్చారు. తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపిన బిల్లుల మీద ఏ మాటా చెప్పకుండా గవర్నర్ తాత్సారం చేయడం చట్టవ్యతిరేకమని, రాజ్యాంగ వ్యతిరేక మని, గవర్నర్ చర్య కచ్చితంగా రాష్ట్రప్రభుత్వం పని మీద అవరోధంగా ఉన్నదని, అది సదుద్దేశంతో ఉన్నట్టు కనబడడం లేదని అన్నారు. గవర్నర్ రాజ్యాంగాన్ని గౌరవించడంలో విఫలమ య్యారని అన్నారు. అంతేగాక, సుప్రీం కోర్టు ధర్మాసనం రాజ్యాం గం అస్పష్టంగా వదిలేసిన సమయ పరిమితి విధించడానికి కూడా ప్రయత్నించింది. అనుమతి నెలలోపు చెప్పాలని, మార్పులు చేర్పు లు సూచిస్తూ తిప్పి పంపదలచుకుంటే మూడు నెలల లోపు పంపాలని, రాష్ట్రపతికి పంపదలచుకుంటే మూడు నెలల లోపు పంపాలని గడువులు విధించింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులూ ఇంతకాలంగా గవర్నర్ ఆపి పెట్టారు గనుక వాటిని ఆమో దించినట్టుగానే భావించాలని, అవి చట్టాలు అయినట్టేనని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు రాగానే తమ అధికారాల లోకి సుప్రీం కోర్టు చొరబడుతున్నదని కేంద్ర ప్రభుత్వం గగ్గోలు ప్రారంభించింది. దేశం లో రాజ్యాంగం ప్రకారం చట్టసభలకు, అధికారవర్గానికి, న్యాయ వ్యవస్థకు మధ్య కచ్చితమైన, స్పష్టమైన అధికారాల విభజన ఉందని, ఈ తీర్పు ఆ విభజనను ఉల్లంఘిస్తున్నదని విమర్శలు గుప్పించింది.

ఈ నేపథ్యంలో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికరణం 142 కింద సుప్రీం కోర్టు అభిప్రాయం కోరుతూ పద్నాలుగు ప్రశ్నలు పంపారు. ఆ ప్రశ్నలలో ఆమె కేంద్ర ప్రభుత్వం లాగానే సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేశారు. రాష్ట్రపతికి, గవర్నర్ కు గడువులు విధించే అధికారం సుప్రీం కోర్టుకు ఉందా అని, "ఆల స్యం చేస్తే చట్టాలు అయిపోయినట్టే భావించాల"ని రాజ్యాంగంలో లేదుగదా అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ప్రశ్నల మీద విచారణ చేపట్టగా, అసలు ఆ రాష్ట్రపతి ప్రశ్నావళే సరైనది కాదని కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. గవర్నర్లు సూపర్ ముఖ్యమంత్రులా అని ఆ రాష్ట్ర ప్రభుత్వాల న్యాయవాదులు ప్రశ్నిం చారు. కేంద్ర ప్రభుత్వం ఆ ప్రశ్నావళిని సమర్థిస్తూ, రాష్ట్రపతి, గవర్నర్ వ్యవస్థల పని తీరు న్యాయ సమీక్ష పరిధిలోకి రాదని వాదించింది. ఎప్పుడూ ఇటువంటి సమస్య తలెత్తలేదని, గవర్నర్లు శాసనసభలు సామరస్యంగా ఉన్నాయని, ఢిల్లీ ప్రభుత్వం గవర్నర్ తో తగాదా పెట్టుకోవడం నుంచి ఈ సమస్య మొదలయిందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది అనగా, రాజకీయాధికారం కేంద్రంలో ఎవరిది, రాష్ట్రంలో ఎవరిది అనే రాజకీయాలతో తమకు సంబంధం లేదని, రాజ్యాంగ నిర్దేశం గురించి ఆలోచించడం, గవర్నర్ కు ఎన్నికైన ప్రజా ప్రభుత్వం కన్నా ఎక్కువ అధికారాన్ని రాజ్యాంగం ఇచ్చిందా చూడడం మాత్రమే తమ పని అని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ మీద ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును తిరగదోడాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించగా, తమకు ఆ ఉద్దేశం లేదని, రాష్ట్రపతి ప్రశ్నలకు రాజ్యాంగబద్ధ సమాధానాలు వెతకడమ్ మాత్రమే తమ పని అని న్యాయమూర్తులు అన్నారు.

నిజానికి ఈ చర్చ ఒక గవర్నర్, ఒక సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు, ఒక రాష్ట్రపతి ప్రశ్నావళి, దాని మీద విచారణలకు సంబంధించినది మాత్రమే కాదు. ఇది సంఘ్ పరివార్ భావజాల సమస్య. సంఘ్ పరివార్ తనకు అందిన కేంద్ర ప్రభుత్వ అధికా రం శాశ్వతమనీ, ఆ అధికారం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వాల మీద పెత్తనం చేయాలనీ, అందుకోసం గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేయాలనీ అనుకుంటున్నదనడానికి ఈ కేసే సాక్ష్యం. ఒకసారి గవర్నర్ కు ఇంత నిరంకుశాధికారాలు ఇస్తే, రేపు సంఘ్ పరివార్ కేంద్ర ప్రభుత్వ అధికారం కోల్పోయి, రాష్ట్రాలలో మాత్రమే అధికారం మిగిలితే, వాళ్ల మీద కూడా ఇటువంటి నిరంకుశాధికా రమే అమల వుతుంది. అసలు ప్రజాస్వామ్యం అని చెప్పుకునే చోట ఎవరికైనా ప్రశ్నాతీత నిరంకుశాధికారం ఎందుకని ప్రశ్నించే బదులు, కొందరికి అటువంటి నిరంకుశాధికారం ఇవ్వాలని వాదించడమే సంఘ్ పరివార్ భావజాలానికి సహజమైన అంశం. సంఘ్ పరివార్‌కు ఏకచ్ఛత్రాధిపత్యం మీద చాలా మోజు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే పన్ను, ఒకే పాలన, ఒకే ఆహారం, ఒకే ఆహార్యం, ఒకే ఆట, ఒకే భాష అని అన్నీ ఒకటిగా మార్చాలని వాళ్ల కోరిక. ఈ దేశం, ఈ సమాజం బహుళత్వానికీ, భిన్నత్వానికీ నిలయమనే ఆలోచననే వాళ్లు సహించలేరు. అసలు ఈ దేశమే ఒక రాజకీయ భౌగోళిక అస్తిత్వంగా 1947 ఆగస్ట్ 15 కు ముందు ఒకటిగా లేదనే చారిత్రక వాస్తవమూ వాళ్ల తలకెక్కదు. భిన్న ప్రాంతాల, భిన్న ఆర్థిక వ్యవస్థల, భిన్న వాతావరణాల, భిన్న జాతుల, భిన్న మతాల, భిన్న కులాల, భిన్న భాషల, భిన్న ఆచారవ్యవహారాల ఈ దేశంలో వైశాల్యంలో ప్రతి వంద రెండు వందల మైళ్లకూ కట్టూబొట్టూ భాషా తిండీ మారిపోతాయి. ఒకే స్థలంలో కూడా భిన్న సంస్కృతులను అనుసరించే భిన్న కులాలున్నాయి, ఉపకులాలున్నా యి. అయినా ఈ వైవిధ్యాన్ని, భిన్నత్వాన్ని, బహుళత్వాన్ని తుడిచిపెట్టి, వాతాపి జీర్ణం అన్నట్టు హిందూ బ్రాహ్మణీయ సంస్కృతిలో ముంచి వేయాలని వాళ్ల ప్రయత్నం. నిజానికి బ్రాహ్మణ సంస్కృతి కూడా దేశమంతా ఒకటి కాదు. ఆయా జాతుల మధ్య కూడా తేడాలున్నాయి. మాంసా హారం తినే వారి నుంచి మాంసా హారం ముట్టని వారి వరకు, సహ పంక్తి భోజనాలు, వివాహ సంబంధాలు లేని వారి వరకు ఎన్నెన్నో తేడాల సమూహాలున్నాయి. రాష్ట్రీయ స్వ యంసేవక్ సంఘ్ అగ్రనాయ కులు తమ బ్రాహ్మణ్యాన్నే, మనువాదాన్నే మొత్తం దేశం మీదా రుద్దే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. గవర్నర్లకు ప్రశ్నాతీత నిరంకుశాధికారం ఉండాలనే వాదన అందులో భాగమే.



**ఎన్ వేణుగోపాల్**
కవి, సాహిత్య విమర్శకుడు, పాత్రికేయుడు, ప్రజా వక్త, వ్యాఖ్యాత, రాజకీయ, ఆర్థిక,సామాజిక అంశాలపై కాలమిస్ట్.

# భారత్ చలో - హిందీ బోలో

భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ ప్రకారం 22 భాషలను గుర్తించింది, హిందీని యూనియన్ అధికార భాషగా ఆర్టికల్ 343 ద్వారా గుర్తించారు. ప్రపంచం గుర్తించిన మన హిందీ భాష విదేశాల్లోనూ చదువుతున్నారు, స్వాతంత్ర సమయంలో, తెలంగాణ సాధన సమయంలో ఆయుధంలా పనిచేసింది, ఈమధ్య హైదరాబాద్ లో జరిగిన అందాల పోటీల్లో ప్రపంచ సుందరీమణులు తెలుగు గడ్డపై నిలబడి హిందీ డైలాగ్ చెప్పింది గుర్తుండే ఉంటుంది, తెలంగాణ జరూర్ ఆనా.!

"భారత దేశ రాజ భాష, మాతృభాష, స్వాతంత్ర పోరాటంలో ప్రజలందరిని కలపడానికి కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు, పంజాబ్ నుండి గుజరాత్ వరకు ఒకే సూత్రంలో బంధించిన భాష, మనసులను కలిపే మధురమైన తీయ్యని భాష, భారతదేశ నుదుటి పైన సింధూరంలా మెరిసే పవిత్రమైన భాష, ప్రపంచం నలుమూలలా విస్తరించి విదేశీయులను సైతం ఆకట్టుకున్న భాష, హిమాలయాలంత ఎత్తున నిలబడి సగర్వంగ చెబుతుంది "సారే జహాసే అచ్ఛా హిందూసిత హమారా –"హిందీ" హై హమ్ హిందూస్తాన్ హమారా.!

"తెలంగాణ సాధనలో కూడా ఎనలేని పాత్ర వహించిన భాష హిందీ మాత్రమే, రాష్ట్ర ఆకాంక్షను హిందీ రూపంలో ఢిల్లీ పెద్దల మనసులను కదిలించింది, తెలంగాణ లోని పార్టీ నాయకులు హిందీలో చక్కగా మాట్లాడగలరు, తెలంగాణ ఉద్యమ సమయంలో హిందీలో విడిచిన నినాద బాణాలు ఢిల్లీకు తాకాయి, ప్రజల్లో జోష్ నింపాయి, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ గారు చెప్పే హిందీ నినాదం, అబ్ తో సిర్ఫ్ ఏక్ హి ఖాహిష్ హై, తెలంగాణకు దేఖ్నా ఔర్ మర్నా, ఇలా చెప్పుకుంటూ పోతే హిందీ భాష లోని చాలా నినాదాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు తోడ్పాడ్డాయి, కొన్ని దక్షిణ రాష్ట్రాలు హిందీను రాజకీయంగానే చూస్తున్నారు, కానీ అక్కడి ప్రజలు మాత్రం హిందీ నేర్చుకోడానికి ఇష్టపడుతున్నారు, భాషపై మక్కువ ఉండాలి కానీ బలవంతంగా రుద్ద కూడదు, భారత్ లో హిందీ విస్తరించడానికి కారణం ప్రజల మనసులను కలిపే మధుర భావాలు హిందీలో ఉండడమే.! అందుకే హిందీ జన్ జన్ కి భాష అంటారు.ఏదేశానికైనా ఆ దేశ భాష ముఖ్యం, భారత దేశానికి మాతృభాష, తల్లి లాంటి భాష హిందీ దేశంలోని అన్ని రాష్ట్రాలలో స్వాతంత్రానికి పూర్వమే విస్తరించింది, ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రాంతీయ భాషలు ఎన్నో ఉన్నప్పటికీ అందరూ ఒకటే భాష వాడక పోవడం వలన వారి భావాలు, అభివృద్ధి ప్రణాళికలు, స్వాతంత్ర్యం సాధించడానికి చేపట్టే కార్యక్రమాలు, పోరాటాల లలో సరైన విజయాలు సాధించక పోవడంతో స్వాతంత్ర ఆందోళనల ప్రారంభ సమయంలోనే హింది భాష పండితులు 1918 లో హింది భాషకు ప్రాముఖ్యత పెంచడానికి సాహిత్య సమ్మేళనం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి భావాలు, అభిప్రాయాలు పంచుకోడానికి ఒకే భాషను వాడాలని భారత దేశ రాజ భాషగా హింది ను ఉపయోగించాలని నిర్ణయించడం జరిగింది, దేశంలోని ప్రజలందరూ దేశ మాతృభాషలో సంబోదించుకునే వారు, స్వాతంత్రం పోరాటాలలో విజయానికి దోహదపడిన భాష, స్వాతంత్రం సాధించిన అనంతరం 1949 లో సెప్టెంబర్ 14 న హిందీను భారత అధికారిక భాషగా ప్రకటించి 1953 నుండి భారత గణతంత్ర రాజ్యానికి హిందీకు అధికారిక భాషగా హోదా కల్పించి నేడు విశ్వ వ్యాప్త ఆదరణతో ప్రపంచం లోనే మూడవ స్థానం సంపాదించింది, ఆంగ్ల మరియు చైనా భాష తర్వాత అధిక దేశాలలో మాట్లాడే భాషగా హిందీకు స్థానం లభించడం ఇది మన దేశ హిందీ పండితుల గొప్పతనమే.!

అప్పటి మాజీ ప్రధాని ఇందిరా గాంధి 1975 లో ప్రపంచ హిందీ సదస్సు నిర్వహించడంతో విశ్వ హింది దివస్ గా అమెరికా బ్రిటన్, మారిషస్, ఫిజీ, నేపాల్ తదితర దేశాలు పాల్గొని సమర్థించాయి, నేడు అనేక అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలలో హిందీను నేర్చుకుంటున్నారు, కొన్ని దేశాలు భారత దేశం నుండి హింది అధ్యాపకులకు అధిక మొత్తం చెల్లించి ఆహ్వానం పలుకుతున్నాయి,అరబ్ దేశాలలో దుబాయి కేంద్రంగా మన హింది సినీ తారాలోకానికి ఆదరణ దొరకడానికి కారణం అక్కడి వారికి హిందిపై మక్కువ పెరగడమే, ఇటు భారత్ లో హింది భాషేతర రాష్ట్రాలలో త్రిభాషా సూత్రానికి అనుగుణంగా ప్రతి రాష్ట్రంలో ఆంగ్ల మరియు ఒక ప్రాంతీయ భాషతో పాటు హిందీను తప్పనిసరిగా నేర్చుకోవాలని ప్రోత్సహిండం, పార్లమెంట్ లోనే కాకుండ న్యాయస్థానలలో హిందీ లో తీర్పునివ్వడం, నేటి యుగంలో సాంకేతికంగా ముందుకు దూసుకుపోతూ గూగుల్ లో ప్రతి అంశం, ప్రతి వెబ్ సైట్ హిందీలో రూపాంతరం చెంది అనువదించి అందుబాటులో తీసుకురావడంతో ఆంగ్ల భాషతో సరిసమానంగా పోటీ పడుతూ ముందుకు వెళ్ళతుండడం భాషభివృద్ధిగా భావించవచ్చు.!

మన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ సాధన కొరకు జరిగిన ఉద్యమాలల్లో కూడా చాలా నినాదాలు హిందీలోనే వాడడం వలన మన హక్కులు, డిమాండ్లు ఢిల్లీకు వినపడేలా చేసాయనడంలో అతిశయోక్తి కాదేమో.! తెలంగాణ తొలి దశ ఉద్యమ నినాదాల్లో గులాంకి జిందగీసే మౌత్ అచ్ఛీ హై,(బానిస జీవితం కన్నా చావు మంచిది) మలిదశ నినాదాల్లో కే.సి.ఆర్ గారు ఇచ్చిన నినాదం 'తెలంగాణ జాగో ఆంధ్ర వాలే భాగో' – "తెలంగాణ బచావ్"– జల్ జంగల్ జమీన్,ఇలా అనేక నినాదాలు కేంద్రాన్ని కదిలించాయి, ఒక సంధర్భంలో ఆంధ్ర రాజకీయ నాయకుడు ఉండవల్లి అరుణ్ కుమార్ అప్పట్లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ వారికి హిందీ భాష చక్కగా మాట్లడరావడం వలనే కేంద్ర ప్రభుత్వం వారిని ఇంటి మనుషులుగా భావించి తెలంగాణ ఆకాంక్షను, వారి బాధలను వినగల్గారు అని చెప్పడం జరిగింది,

ఆంగ్ల భాష ఉపాధిని కల్పించవచ్చు, కాని జీవితాన్నిచ్చి మానవ బంధాలను కలిపేది మాత్రం హిందీ భాషే! నవ్వుతూ నవ్విస్తూ కవితల ద్వారా, ఆకట్టుకొనే కథల ద్వారా, ఆహ్లాదాన్ని, వినోదాన్ని పండించే గేయాలు, దేశభక్తి గీతాల ద్వారా, ఉత్తేజాన్నిచ్చే హిందీ రచనల ద్వారా సమాజాన్ని మేల్కొలిపే హింది భాష గురువులను, కవులను, సాహిత్యకారులను గుర్తించి ఆదరించాల్సిన అవశ్యకత ఉంది, అంతే కాకుండా తెలంగాణ లోని కొన్ని విద్యా సంస్థలైన ప్రభుత్వ మాడల్ స్కూల్స్ లొ పదకొండవ, పన్నెండవ తరగతి వారికి హిందీ లేదు, మైనారిటీ కళాశాలలో కూడా ఇప్పటికీ హిందీ లేకపోవడం శోచనీయం, వీటితో పాటు అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో మరియు అన్ని డిగ్రీ కాలేజ్ లలో హిందీని ప్రవేశ పెట్టి అభివృద్ధి చేసినపుడే విద్యార్థులు దేశభక్తి తో పాటు జాతీయంగా రానించగల్గుతారు.

**సయ్యద్ జబీ (హిందీ లెక్చరర్)**
సెక్రటరీ -సిరిసిల్ల జిల్లా, 9949303079

# తొలి తరం స్త్రీ నవలా రచయిత్రి బొమ్మ హేమాదేవి

**సెప్టెంబర్ 14...బొమ్మ హేమాదేవి జయంతి**



బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో తొలి తరానికి చెందిన స్త్రీ నవలా రచయిత్రిగా విశిష్ట స్థానం పొందిన అరుదైన ప్రతిభావతి. 1931 సెప్టెంబర్ 14వ తేదీన నిజామా బాద్‌లో రామా గౌడ్, గంగాదేవి దంపతులకు జన్మించిన ఈమెకు యమున అని పేరు పెట్టారు. దాతృత్వం, ఉదారతకు కీర్తి పొందిన అపర దానకర్ణుడు రాజా నర్సాగౌడ్ పెద్ద మనుమరాలు అయిన ఆమెను చెల్లెలు రంజనతో కలిసి హైదరాబాదు నారాయణ గూడలోని ఆంధ్ర గర్ల్స్ హైస్కూలులో చదివించారు. ఆ పాఠశాలే ఆ కాలంలో నిజాం రాష్ట్రంలో ఏకైక తెలుగు మాధ్యమ విద్యాసంస్థ. విద్యాభ్యాసం ద్వారా సాహిత్యంపై ఆకర్షణ పెంపొందించి, ఆరంభ దశలోనే సృజనాత్మకతను ఆవిష్కరించ గలిగింది.

పదహారేళ్ల వయసులో కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చెందిన బొమ్మ నారాయణ గౌడ్‌తో వివాహం జరిగింది. వివాహానంతరం రుక్మిణి అనే పేరుతో కుటుంబ జీవితం ప్రారంభించినా, రచనా రంగంలో మాత్రం యమున, దేవిరమ వంటి కలం పేర్లతో సాహిత్య సృజన మొదలు పెట్టింది. నారాయణగౌడ్ ఇంజనీరుగా హైదరాబాదులో స్థిరపడడంతో, ఆ నగరమే ఆమె జీవితానికి, రచనలకు కేంద్రమైంది. 1973లో కోడలి పేరుతో "హేమా దేవి" అనే కలం పేరు స్వీకరించి వ్రాసిన కుంకుమ పూలు కథకు తొలి బహుమతి దక్కడంతో ఆ పేరే శాశ్వతమైంది. అప్పటి నుండి ఆమె రచనలు "బొమ్మ హేమాదేవి" పేరిట తెలుగు పాఠక లోకంలో విస్తారంగా ప్రసిద్ధి చెందాయి.

హేమా దేవి రచనా ప్రస్థానం 1960లలో ప్రారంభమై, దాదాపు నలభై ఏళ్లపాటు అచంచలంగా కొనసాగింది. తొలి నవల భావన భార్గవి 1960లో వెలువడింది. అనంతరం నవధాన్యాలు, నవరసాలు, దీప, తార, లవ్ స్టోరీ, తపస్విని, కుంకుమ పూలు, నవ భారతి, ప్రేమే నేరమౌనా, వంటి నవలలు వెలువరించింది.

నవలలతో పాటు వందకు పైగా కథలను కూడా రచించింది. అన్నపూర్ణ, అభయ, ఆలింగనము, ఇజాజత్ హై, ఏక్ స్కూటర్ కీ వాపసీ, మిస్టర్ అనంత్, మేఘన, బాంచెన్ దొరసానీ, చిరుదీపం, నవతరం వంటి కథలు సామాజిక అన్యాయాలు, కుటుంబ విభేదాలు, ప్రేమ, మానవ సంబంధాల వివిధ కోణాలను స్పష్టంగా ప్రతిఫలించాయి. రేడియో నాటికల రచనలోనూ ఆమె ప్రతిభ ప్రతిభా సంపన్నమైంది. పొగమంచు వంటి రేడియో నాటికలు ఆ కాలంలో శ్రోతల ఆదరణ పొందాయి.

హేమా దేవి రచనలు ఆ కాలంలో ప్రసిద్ధిగాంచిన జయశ్రీ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ప్రజాతంత్ర, తరుణ, కళాసాగర్, అనామిక, సామ్య, ప్రభవ మొదలైన పత్రికలలో ధారా వాహికలుగా వచ్చాయి. ఆమె సాహిత్యంలో మహిళా జీవితానుభవాలు, కుటుంబ ఆచారాలు, సంప్రదాయాల ఒత్తిడి మాత్రమే కాకుండా, బిసి వర్గాల వాస్తవాలు, దళిత జీవన చిత్రణ కూడా చోటు చేసుకున్నాయి. అందువల్ల ఆమెను తెలుగులో తొలి బిసి స్త్రీవాద రచయిత్రిగా పరిగణించారు. Telugu Women Writers 1950–1975 వంటి పరిశోధన గ్రంథాల్లో ఆమె రచనలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది.

2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో "బొమ్మ హేమాదేవి కథలు" అనే కథల సంకలనం వెలువడింది. ఈ గ్రంథం ఆమె సాహిత్య వారసత్వాన్ని తదుపరి తరాలకు చేరువ చేసింది. 1996 నవంబరు 26న 65 ఏళ్ల వయసులో హేమాదేవి కన్నుమూశారు. కానీ ఆమె సాహిత్యం మాత్రం చిరస్థాయిగా నిలిచింది. మహిళా స్వరాన్ని వెలుగులోనికి తెచ్చిన ఆమె రచనలు స్త్రీ వాద చైతన్యానికి బలాన్నిస్తూనే, సమాజంలోని అన్యాయాలపై ప్రశ్నలెత్తే అగ్ని జ్వాలలుగా నిలిచాయి. సరళమైన శైలి, యదార్థ వాదం, సామాజిక చైతన్యం కలగలిపిన ఆమె నవలలు, కథలు నేటికీ పాఠక హృదయాలను కదిలిస్తూనే ఉన్నాయి. అందువల్ల బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయి కీర్తిని సంపాదించిన విశిష్ట రచయిత్రిగా నిలిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# అరుణ ఆకాశంలో విప్లవతార మోడెం బాలకృష్ణ





సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్ చత్తిస్గడ్ రాష్ట్రంలో గరియాబాద్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మేడం బాలకృష్ణతో పాటు మరో 9 మంది అమరత్వం పొందారు ఇందులో ముఖ్యంగా మేడం బాలకృష్ణ గురించి అలుపెరుగని పోరాట యోధుడు విద్యార్థి దశ నుండి రాడికల్ విద్యార్థి సంఘం నుంచి ఆయన విప్లవ ప్రస్థానం మొదలైంది మేడం బాలకృష్ణది వరంగల్ జిల్లా మడికొండకు చెందినవాడు ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లోనే విద్యార్థి విప్లవ ఉద్యమంలో చురుకైన పాత్రను నిర్వహించాడు ప్రైవేట విద్యకు వ్యతిరేకంగా పోరాడినాడు శాస్త్రీయమైన విద్య కోసం అలుపెరుగని పోరాటాన్ని నిర్వర్తించాడు బాలకృష్ణను మొట్టమొదటిసారిగా భద్రాచలం ప్రాంతంలో పనిచేసే క్రమంలో 1984లో అరెస్టు చేసినారు రెండు ఏండ్లు వరంగల్ సెంట్రల్ జైల్లో రాజకీయ ఖైదీగా ఉన్నాడు మళ్లీ 1987లో మహబూబ్నగర్ జిల్లాలో పోలీసులు మళ్లీ అరెస్టు చేసి ముషీరాబాద్ జైల్లో మూడు సంవత్సరాల పాటు జైళ్ల జీవితం గడిపాడు జైళ్ల నుంచి విడుదలైన అనంతరం దక్షిణ తెలంగాణ రీజినల్ కమిటీ మెంబర్గా అనేక ఉద్యమాలు గెరిల్లా రైతాంగ పోరాటంలో చురుకైన పాత్రను నిర్వహించాడు 1988లో ఉమ్మడి మెదక్ జిల్లా లో మేడం బాలకృష్ణ పీపుల్స్ వార్ ఉద్యమాన్ని నిర్మించాడు అప్పటి పీపుల్స్ వార్ నేతలు డాక్టర్ అంకం బాబురావు సముద్రుడు ఓరుగంటి సుదర్శన్ శాఖమూరి అప్పారావు భాను ప్రసాద్ దుబాసి శంకర్లతో కలిసి ఉద్యమ నిర్మాణానికి బాటలు వేశారు మళ్లీ మరోసారి అరెస్టై ఆరు సంవత్సరాల పాటు చంచల్గూడా జైల్లో రాజకీయ ఖైదీగా ఉంటూనే జైళ్ల సమస్యలపై ఖైదీల సమస్యలపై రాజకీయ ఖైదీల సమస్యలపై ఉద్యమాలను జైళ్ల నాలుగు గోడల మధ్య నిర్మించాడు మేడం బాలకృష్ణతోపాటు శాఖమూరి అప్పారావు పటేల్ సుధాకర్ రెడ్డి అలియాస్ సూర్యం మేడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ అలియాస్ భాస్కర్ బాలన్నలు పని చేశారు ముషీరాబాద్ సెంట్రల్ జైళ్ల రాజకీయ ఖైదీలు శాఖమూరి అప్పారావు పటేల్ సుధాకర్ రెడ్డి మేడం బాలకృష్ణలు పీపుల్స్ వార్ రాజకీయ ఖైదీల హక్కుల కోసం గలమెత్తి నినాదించారు జతిన్ దాస్ భగత్ సింగ్ రాజ్ గురు సుగ్దేవ స్ఫూర్తితో ఖైదీల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారు మార్క్సిజం భావజాలాన్ని విస్తరించడంలో శాఖమూరి అప్పారావు మేడం బాలకృష్ణలు పటేల్ సుధాకర్ రెడ్డిలు తమ జీవితాన్ని విప్లవ ఉద్యమం కోసం తుది శ్వాస ఉన్నంతవరకు పీడిత తాడిత ప్రజల వైపు నిలిచారు ఈ ముగ్గురు వీర యోధుల జ్ఞాపకాలను ప్రజలు గుర్తు చేసుకుంటూ కన్నీళ్లు పెడుతున్నారు మెతుకు లేని మెదక్ జిల్లాలో విప్లవ ఉద్యమాన్ని ప్రారంభించి ఇంతింతై వటుడింతై విప్లవ ఉద్యమానికి అగ్రశ్రేణిలో నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారు ముషీరాబాద్ జైళ్ల ఈ ముగ్గురు వీర యోధులు ఉంటూనే జైళ్ల అధికారులతో గానీ స్నేహపూర్వకంగానే మెదిలారు ముషీరాబాద్ జైళ్ల నాకు తెలిసినప్పటికీ 1997 1998 లో ముషీరాబాద్ జైళ్ల రాజకీయ ఖైదీల ఉద్యమాలు విరోచితంగా జరుగుతున్న కాలమది ముషీరాబాద్ నేడు చర్లపల్లి జైలుగా మారింది శాఖమూరి అప్పారావు ఎన్కౌంటర్ వార్త విన్న అప్పటి జైలర్ కేల్ శ్రీనివాసరావు కన్నీరు పెట్టారు జైలు సిబ్బంది కూడా దిగ్బంధం వ్యక్తం చేశారు అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ ఆదర అభిమానాలు ఈ ముగ్గురు వీర యోధులు చురగొన్నారు జైళ్ల ఈ ముగ్గురు వీర యోధులు గుర్తుకు వస్తారు జైల్లో మాన్యువల్ బ్రిటిష్ నాటి కాలం చెందిన మాన్యువల్ను మార్చాలి అంటూ ఉరిశిక్షలకు వ్యతిరేకంగా క్షమాభిక్షల కోసం ఖైదీల విడుదల కోసం వీరు చేసిన పాత్ర మరువలేనిది ఆవేశంలో నేరాలు చేసి జైలుకు వచ్చిన ఖైదీల ఖైదీల కోసం వారి మార్పు కోసం వీరి ఉపన్యాసాలు ఎంతో ప్రభావితం చేసినాయి ప్రస్తుతం పటేల్ సుధాకర్ రెడ్డి శాఖమూరి అప్పారావు మోడెం బాలకృష్ణలు విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన వారి అమరత్వం ఆయుధమై సామ్రాజ్య వాదానికి దోపిడి పీడనాలకు వ్యతిరేకంగా సవాలు విసిరింది జైళ్లలో ఏళ్లకు ఏండ్లు క్షమాభిక్షలు రాక ఎంతోమంది ఖైదీలు జైలు నాలుగు గోడల మధ్య నలిగిపోతున్న వారి కోసం అప్పటి ప్రభుత్వాలను మెడలు వంచి రాజకీయ ఖైదీల హక్కులను సాధించడంలో వీరి పాత్ర మరువలేనిది నునుగు మీసాల యుక్త వయసులోనే తమ నెత్తురుతో నేలతల్లికి రక్త తిలకం దిద్ది పోరు బాటలకు వన్నెలు తెచ్చిన వీరులు మృత్యువును జయించిన మృత్యుంజయులు ప్రజల హృదయాల్లో చెరిగిపోని చెరగని ముద్ర వేసుకున్న విప్లవ యోధులు త్యాగాలతో విప్లవ ఉద్యమ చరిత్రలో నిలిచిపోతారు నిలువెత్తు నిలువుటద్దం శాఖమూరి అప్పారావు పటేల్ సుధాకర్ రెడ్డి మేడం బాలకృష్ణలు వీరు సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ తెలంగాణ తల్లి భారత విప్లవ ఉద్యమానికి అందించింది స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం నిరంతరం పోలీస్ తుపాకీ గుల్లకు ఎదురొడ్డి అమరత్వం పొందారు వారి స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది వారి త్యాగం రేపటి వసంత మేఘాలై గర్జిస్తాయి ఒక వీరుడు మరణిస్తే వేల కొలది ప్రభావిధులు అమరులకు మరణాన్ని జయించి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులు ఈ ముగ్గురు వీర యోధులని పట్టుకొని కాల్చి చంపారని ఆరోపణలు ఉన్నాయి మేడం బాలకృష్ణ ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని బాధ్యులైన పోలీసులపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేయాలని పౌర హక్కుల సంఘాలు మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి మోడెం బాలకృష్ణ ఎన్కౌంటర్ పై అనేక అనుమానాలు ఉన్నాయని వయసు మీద పడి వయోభారంతో బాధపడుతున్న సుధాకర్ మోడెం బాలకృష్ణ పట్టుకొని హింసించి కాల్చి చంపుతున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ మోడెం బాలకృష్ణ 45 ఏళ్లుగా తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం ఇచ్చాడు దోపిడి పీడన లేనటువంటి నవ సమాజం అందరూ సర్వ సమానంగా బతికినప్పుడే ఆయనకు అసలు సిసలైన నివాళులు అర్పించడమే శాఖమూరి అప్పారావు పటేల్ సుధాకర్ రెడ్డి శాఖమూరి అప్పారావు వీరి ముగ్గురి వీర యోధులను చూస్తే భగత్ సింగ్ రాజ్ గురు సుగ్దేవులు గుర్తుకొస్తారు జోహార్లు కామ్రేడ్ మీ త్యాగం ఎప్పటికీ వృధా కాదు మీ అమరత్వం ఎప్పటికీ చిరస్మరణీయం ప్రజల హృదయాల్లో గూడుకట్టుకున్న అమరవీరులు భారత విప్లవ ఉద్యమానికి దిక్కు సూచి బాటలు వేసిన బాటసారిలు జోహార్ జోహార్ మిమ్ములను ఎప్పటికీ మరువదు భారతదేశం ఓ పోరుగడ్డ భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజులా బాటలో ప్రయాణించిన పోరాట యోధులు ఆపరేషన్ కగర్ పేరుతో ఇప్పటికే ఆదివాసులను అడవి నుంచి తరిమేసి అడవి సంపదలను అంత భవుల జాతి సంస్థలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ తహతహలాడుతుంది ఆదివాసుల కోసం ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న మావోయిస్టులను అగ్రనేతల్ని టార్గెట్ చేస్తూ పట్టుకొని చంపి దుర్మార్గమైన హత్యలకు పాల్పడుతుంది ఆదివాసులకు కనీసం ప్రభుత్వ పథకాలు గాని వైద్యం విద్య ఆరోగ్యం దాఖలు లేవు జనతా సర్కార్లో ఆదివాసులకు విద్య వైద్యంతో పాటు వ్యవసాయం నేర్పించినారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బూటకం ఎన్కౌంటర్లను ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజల విన్నపాన్ని స్వీకరించి శాంతి చర్చలు జరిపితే రక్తపాతానికి నాంది పలుకుతామని అంటున్నారు

**దామరపల్లి నర్సింహ్మారెడ్డి**
9581358696
సిద్దిపేట జిల్లా

# సంచలన స్వాన్‌లేక్ హత్య కేసులో నిందితుల అరెస్ట్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** కూకట్పల్లితో పాటు రాష్ట్రంలో సంచలనాత్మకంగా మారిన స్వాన్ లేక్ అపార్ట్మెంట్ హత్య కేసును సైబరాబాద్ పోలీస్ అధికారులు మూడు రోజుల వ్యవధిలోనే తేల్చేశారు. సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం... జార?ండ్ రాష్ట్రం రాంచీలో నివాసం ఉండే హర్ష కుమార్(20), రోషన్ సింగ్(22) లు జల్సా జీవితం గడపాలని ఆశతో రాంచి నుండి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో వారు కూకట్పల్లి రంగరాముని చెరువు సమీపంలోని ప్రతిష్టాత్మక స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో ఇళ్లలో పనిచేసే ఉద్యోగానికి కుదిరారు. హర్ష కుమార్ రేణుక అగర్వాల్(50) అనే మహిళ ఇంట్లో పనికి కుదరగా రోషన్ సింగ్ ఇదే అపార్ట్మెంట్లోని 14వ ఫ్లోర్ లో పనిచేస్తున్నాడు. అయితే జల్సాలకు అలవాటు పడిన హర్ష కుమార్ తన ఇంటి యజమాని అయిన రేణుక అగర్వాల్ స్థితిగతులను, కుటుంబ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఇంట్లోని డబ్బులు, నగదు, ఇతర అంశాలపై అవగాహన కలిగించుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీన రేణుక అగర్వాల్ భర్త రాకేష్ కుమార్, మరియు వారి కుమారుడు తమ రోజు వారి విధుల నిమిత్తం బయటకు వెళ్లిపోయిన తర్వాత రేణుక అగర్వాల్ ఒంటరిగా ఉండడం చూసి అంతకుముందే తాము రచించిన పథకం ప్రకారం రోషన్ సింగ్ ను రేణుక అగర్వాల్ ఫ్లాట్ కు పిలిపించుకొని ఆమె కాళ్లు చేతులు




బంధించి దారుణంగా గొంతు కోసి ఇంట్లోనే బంగారు నగలు, నగదును తీసుకొని ఉడాయించారు. సాయంత్రం ఇంటికి వచ్చిన రేణుక భర్త రక్తం మడుగులో దారుణంగా పడి ఉన్న రేణుకను చూసి వెంటనే కూకట్పల్లి పోలీసులకు సమాచారం అందించడంతోపాటు ఇంట్లో ఉండాల్సిన హర్ష కుమార్ కనిపించకపోవడంతో అతనిపైన, అతని మిత్రుడు రోషన్ సింగ్ పైన అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో కూకట్పల్లి పోలీసులు, సైబరాబాద్ పోలీస్ అధికారులు సిసిఎస్, ఎస్ఓటి, కూకట్పల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పోలీసులతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ముందుగా నిందితులు హత్యానంతరం ఉపయోగించిన వాహనాలను హఫీజ్పేట్ రైల్వే స్టేషన్ పరిధిలో కనుగొనడం, అనంతరం నిందితుడు హర్ష కుమార్ పైన అనుమానాలు మరింత బలపడి నిందితుల కోసం రాంచి బయలుదేరి వెళ్లి కేవలం మూడు రోజుల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకోవడంతో సంచలనాత్మక కేసు వివరాలను సేవించడం జరిగింది. అయితే రోషన్ సింగ్ కు గతం(2023)లోనే పలు కేసులతో సంబంధం ఉండి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరచరిత్ర ఉన్నట్లు సిపి వివరించారు. నిందితులు ఇరువురితోపాటు వీరికి సహకరించిన రాంచీ ప్రాంతానికి చెందిన రాజు వర్మను సైతం కూకట్పల్లి పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. వారి వద్దనుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, 16 ఖరీదైన వాచ్ లు, రెండు మొబైల్ ఫోన్లు, మృతురాలు రేణుక అగర్వాల్ ఇంటి తాళం చెవి, రోల్డ్ గోల్డ్ ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులను కోర్టు ముందు హాజరు పరిచి కఠిన శిక్షలు పడేలా ప్రత్యేక చదవను చూపించడం జరుగుతుందని సిపి అవినాష్ మహంతి వెల్లడించారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని వీలైనంత త్వరగా చేదించినందుకు బాలానగర్ డిసిపి, కూకట్పల్లి ఏసిపి, ఇతర పోలీసు అధికారులు సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు.

## చైతన్యలో కళాశాలలో ఉత్సహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు
- విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలి
- కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి




**తాండూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు తులసి గార్డెన్‌లో ఉత్సహంగా జరుపుకున్నారు. ఫ్రెషర్స్ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఏర్పరుచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా చైతన్య కళాశాల విద్యను అందిస్తోందని తెలిపారు. ప్రేమ పేరుతో ఎవరు ఇబ్బందులకు గురికాకూడదన్నారు. తల్లిదండ్రులను మోసం చెయ్యకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం న్యాయస్థానంలో జాతీయ మేఘా లోక్ అదాలత్




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం కోర్టులో జాతీయ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను పురస్కరించుకొని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి మాట్లాడుతూ క్షణిక ఆవేశానికి లోనై తగాదాలు చేసి కోర్టుకు వచ్చి సమయం వృధా చేసుకోవద్దని, ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని, అదేవిధంగా ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియజేశారు, అదేవిధంగా ఈ జాతీయ మేఘ లోక్ అదాలత్ పురస్కరించుకొని చిన్నచిన్న తగాదాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని ఇరువు పార్టీలు కూర్చొని మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకొని క తెలియజేయడం జరిగింది. ఈ మేఘ లోకదాల కార్యక్రమంలో మొత్తం 1112 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించబడినవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిట లాల్చంద , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ యశ్వంత్ సింగ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు , బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేష్, లీగల్ హెడ్ కౌన్సిల్స్ అరుణ్ కుమార్ , టి మహేష్ , ఏసిపి రాజు, యాచారం , ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, మంచాల, ఫార్మసిటీ సిఐ లు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల పేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకాయిలకు గత పాలకులే కారణం
- యూత్ కాంగ్రెస్ నాయకులు

**తాండూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మీరు చెల్లించిన ఫీజు రీయింబర్స్మెంట్స్ లెక్కంతో చెప్పాలని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ అనుబంధంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీల కళాశాలకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్స్ చెల్లించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదే అన్నారు. ఉద్యమ నాయకులుగా తాండూర్ లో తీరుగుతున్న ఉద్యమ నాయకుడికి పదేళ్ల మీ ప్రభుత్వంలో విద్యార్థులకు సంబందించిన కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు.ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్




చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకి దక్కిందని అన్నారు. పదేళ్ళల్లో ఒక్క రోజు కూడ యూనివర్సిటీలను సందర్శించడానికీ గత ముఖ్యమంత్రికి సమయం దొరకలేదని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం సంకెళ్లు లేని రాజ్యం నడుస్తుంది. దీనికి నిదర్శనం ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి సందర్శనే, వచ్చే డిసెంబర్ లో కూడా ఓయూలో భారీ బహిరంగ సభ పెట్టి యూనివర్సిటీలకు భారీ నిధులు కేటాయించబోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. పదేళ్ల బీఆర్ఎస్, బిజెపి పాలనలో దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగలను మోసం చేస్తూనే వస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో 60 వేల నిరుద్యోగ కుటుంబల్లో ఉద్యోగాలు ఇచ్చి వారి జీవితల్లో వేలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది.పదేళ్ళల్లో హైదరాబాద్ రోడ్లు గూర్చి మాట్లాడని నాయకులు తాండూర్ రోడ్ల గూర్చి మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు.తాండూర్ అభివృద్ధి గూర్చి మాట్లాడే నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు..ఈ పత్రిక సమావేశంలో అగ్గనూరు వీరేశం, మహేష్ అల్తాఫ్, సుధాకర్,రాఘవేందర్ రెడ్డి, శ్రీహరి, రఫిక్, ప్రశాంత్ నవీన్ తోపాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం

**చేవెళ్ల, సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని, చేవెళ్ల మండల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి,, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణా రెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...చేవెళ్ల మండలం అభివృద్ధికి ప్రత్యేకంగా హెచ్ఎండిఏ నిధులు రూ.9 కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యంఅవుతుందన్నారు. ఎమ్మెల్యే యాదయ్య కృషి వలనే చేవెళ్ల మండలానికి ప్రత్యేకంగా నిధులు వచ్చయన్నారు. మంజూరు అయిన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కాలే యాదయ్య నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తొందరలోనే మరిన్ని



నిధులు ప్రభుత్వం నుంచి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బండారి శైలజా ఆగి రెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, శశికళపాండుగౌడ్, ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రాములు, రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండుయాదవ్, జనార్ధన్, మాజీ డైరెక్టర్ యాదయ్యగౌడ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నరేందర్ గౌడ్, గోపాల్ రెడ్డి, గండు రవీందర్, తల్లారం మాణిక్యం, రాములు, విజయ్, శేఖర్ రెడ్డి, శంకరయ్య, వీరేశం, గోనె జంగా రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బోడుప్పల్ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- కమిటీ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు

**బోడుప్పల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** బోడుప్పల్ పురాతన ఆలయమైన శ్రీబంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక్ష చర్యలు తీసుకోవాలని ఆం పాలకమండలి కమిటీ నిర్ణయించింది.ఈ మేరకు శనివారం ఆలయ కమిటి తొలి సర్వసభ్యసమావేశం చైర్మన్ బొబ్బాల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా బంగారు మైసమ్మ ఆలయం నిధులతో గుడి ఎదురుగా ఉన్న కొనుగోలు చేసి అందులో ఆలయ అవసరాలకోసం వినియోగించాలని తీర్మానించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆ ఇంటి కొనుగోలు చేసిన అనంతరం ఇంటిని కూల్చివేసి ఆ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఉపయోగించాలని కమిటి సభ్యులు నిర్ణయించారు.అదేవిధంగా శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణాన్ని విరాళాల సేకరణ ద్వారా గుడి నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలా తీర్మానించారు. రాన్లున్న దసరా పండుగను పురస్కరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించాలని సమావేశంలో కమిటి సభ్య నిర్ణయించారు.ఈ సర్వ సభ్య సమావేశంలో కమిటి ప్రధాన కార్యదర్శి దేవరకొండ వీరాచారి.



కార్యదర్శులు ఎర్రగుడ్ల సత్యమూర్తి యాదవ్ దానగల్ల బలరాం. ఉపాధ్యక్షులు బొమ్మకు రమేశ్, కోశాధికారి పొద్దుటూరి నర్సింగరావు గుప్తా. ఉప కోశాధికారులు పులకండ్ల చంద్రారెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ముఖ్య సలహా నత్తిమైసయ్య,రాసాల నర్సింగరావు యాదవ్.గొనె శ్రీనివాస్ పటేల్ దొంతి లింగం ముదిరాజ్,బొమ్మకుశ్రవణ్ కుమార్, సభ్యులు ముదిగొయేవరకొండ వెంకటచా బజారు కిరణ్ గౌడ్. తోటకూర రాజు యాదవ్. కొత్త కిరణ్ గౌడ్. ముదిగొండబిక్షపతి, మైసగల్ల బాలనర్సింహా. ఎల్లగోని శ్రీహరిగౌడ్ తోటకూర ఆనంద్ యాదవ్ మ హేశ్ యాదవ్, గందె విశ్వం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్‌లో 17లోగా ఓటరుగా నమోదుకు అవకాశం

- 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నిక అధికారి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** జులై 1, 2025 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నిక అధికారి ఆర్ వి కర్ణన్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం కు సంబంధించి ప్రస్తుతం ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2025 కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిందన్నారు. ఈ నెల 17లోగా ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు కావచ్చునని తెలిపారు. అలాగే ఫారం-7 ద్వారా ప్రస్తుత ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడంపై అభ్యంతరాలు తెలుపవచ్చునని తెలిపారు. ఫారం-8 ద్వారా ప్రస్తుత ఓటరు జాబితాలోని ఎంట్రీల సవరణలు, నివాసం మార్పు, దివ్యాంగులుగా ఎపిక్ రీప్లేస్మెంట్ చేసుకోవచ్చునని తెలిపారు. జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పౌరులు వోటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా లేదా అధికారిక వెబ్సైట్లు ceotelangana.nic.in, ecinet.eci.gov.in, eci.gov.inనమోదు చేసుకోవచ్చునని సూచించారు. మరింత సమాచారం కోసం సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు. 1950 టోల్-ఫ్రీ నంబర్‌కు కూడా కాల్ చేయవచ్చునని చెప్పారు. ఓటరుగా నమోదు కావడం హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా జీహెచ్ఎంసీ కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్ అన్నారు.

## సత్వర కేసుల పరిష్కరం కోసమే లోక్అ ఆదాలత్ సేవలు

- చేవెళ్ల సీనియర్ సివిఎల్ జడీ దశరథ రామయ్య

**చేవెళ్ల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** సత్వర కేసుల పరిష్కరం కోసమే లోక్అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల సీనియర్ సివిఎల్ జడ్జీ దశరథ రామయ్య తెలిపారు. శనివారం చేవెళ్ల కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్కుమార్తో కలిసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ... లోక్అదాలత్లో భాగంగా మొత్తం 1014 కేసులు పరిష్కరించి రూ.24 లక్షల 18 వేల 300/-లు జరిమాన వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్జీదారులు, కక్షిదారులు ఇరువురు కలిసి రాజీకి వచ్చే కేసులను లోక్ అదాలత్లో పరిష్కరించ బడుతుందన్నారు. వాహనాలు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిన్న కేసులను పరిష్కరించుకోవడమే ఉత్తమం అని చెప్పారు. ఇందులో చాలా వరకు మద్యం సేవించి వాహనాలు, నడపడం, హెల్మెంట్, లైసెన్సులు లేకుండా వాహనాలు డ్రైవ్ చేయడం కేసులు అధికంగా ఉన్నాయన్నారు. లోక్ అదాలత్లో పరిష్కరించిన కేసులను తిరిగి పై కోర్టుకు అప్పీలు




చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విశ్రాంత న్యామూర్తి సాంబశివరావు, కోర్టు అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహం మాయం..!

- విగ్రహం మాయం వెనుక ఎవరి హస్తం..?
- ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది

**బోడుప్పల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మేడిపల్లి ప్రజల గుండెల్లో గౌరవస్థానం సంపాదించుకున్న తెలంగాణ తల్లి విగ్రహం ఆకస్మికంగా మాయం కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ విగ్రహం మాయం వెనుక ఎన్నో అనుమానాలు, అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహం మేడిపల్లిలో కనిపించకపోవడం ప్రజల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

### విగ్రహం ఎక్కడికి మాయం అయ్యింది..?

కొన్ని సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసిన ఈ విగ్రహం



అకస్మాత్తుగా అక్కడ కనిపించకపోవడంతో చర్చనీయాంశమైంది. అధికారులు లేదా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం మరింత సందేహాలకు కారణమవుతోంది.

### కుట్రదారులు ఎవరు..?

స్థానిక రాజకీయ బలగాల మధ్య విభేదాలేనా..?ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది. ప్రజల్లో చైతన్యాన్ని రగల్చే ఈ విగ్రహం ఉనికితో ఎవరికి అసౌకర్యం కలిగింది..?మున్సిపల్ అధికారులా? లేక రాజకీయ ఒత్తిడి వల్లనా..?

### ప్రజల ఆగ్రహం..

పల్లె పల్లెలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి గౌరవిస్తుంటే, మేడిపల్లిలో విగ్రహం మాయం కావడం ఆగ్రహానికి గురిచేస్తోంది. “మన ఆత్మగౌరవానికి ప్రతీకను ఇలా తొలగించడమేంటి?” అంటూ యువత, సంఘాలు ప్రశ్నిస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 70 కేసులు పరిష్కారం

**తాండూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** పట్టణంలోని సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 70 కేసులు పరిష్కారం అయ్యాయని న్యాయమూర్తి శివలీల తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం తాండూరు నియోజకవర్గంలోని కక్షిదారులు న్యాయస్థానంకు వచ్చారు. న్యాయమూర్తి కక్షిదారులతో మాట్లాడి కేసులలో రాజీకి



అంగీకరించడంతో కేసులను పరిష్కరించారు. ఇందులో సీసీ ఎక్సైజ్ కేసులు 16, సీసీ కేసులు 21, ఎన్ఐ సీసీ కేసులు 2, ఓఎస్ కేసులు 2, క్రైమ్ కేసులు 15, ఇతర కేసుల 14 మొత్తం 70 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు ప్రతినిధులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పీపీ అన్వేష్ సింగ్. లోక్ అదాలత్ మెంబర్స్ మనోహర్ రావు, చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పినమోని శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయ అధికారులు, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 సెప్టెంబర్ 2025

# ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని.. అలాంటి గురువులను గత 24 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకల ద్వారా గౌరవించడం అభినందనీయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల ద్వారా పోటీ ఏర్పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు.. ప్రతి రంగంలో పటాన్చెరు నియోజకవర్గానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.. ప్రభుత్వ ప్రైవేటు తేడా లేకుండా గత 24 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రారంభమైన తన జీవితం నేడు పార్లమెంటు సభ్యుడు వరకు ఎదగడం వెనక ప్రధాన కారణం.. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులదే అని ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. టెక్నాలజీని మనిషి ఎదుగుదలకు ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని.. అదే టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పదవ తరగతి పిల్లవాడు సైతం తనకు దొరకని వస్తువు కోసం తోటి విద్యార్థిని హత్య చేసే దారుణమైన పరిస్థితులు ఏర్పడడం ఆ విద్యార్థి మానసిక పరిస్థితికి అర్థం పడుతోందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక ప్రవర్తన పై ఎప్పటికప్పుడు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్తల్‌లో రెండు వైన్స్ షాపులలో చోరీ




**మక్తల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** రెండు వైన్స్ షాపులలో చోరీ జరిగిన సంఘటన మక్తల్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణంలోని రాయిచూర్ జాతీయ రహదారిపై ఉన్న శేష వైన్స్, శాంతమ్మ వైన్స్ లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దుండగులు షాపుల షెటర్లను ఎలక్ట్రికల్ కట్టర్ తో కట్ చేసి క్యాష్ కౌంటర్ లో ఉన్న నగదు ను, విలువైన మద్యం బాటిళ్లను తీసుకెళ్లారు. అలాగే షాప్ లో ఉన్న సిసి కెమెరాల హార్డ్ డిస్క్ ను కూడా దుండగులు తీసుకెళ్ళారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్, పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ఆరు బైకులు దొంగతనాలు కావడం, శుక్రవారం వైన్ షాప్ లో దొంగతనాలు అవడంతో పోలీసులకు సవాల్ గా మారింది. ఈ దొంగతనాల నుండి పోలీసులు ప్రజలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మియాపూర్ పెద్ద కుడిచెరువుకు మహర్దశ

- పీఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి పెద్ద కుడిచెరువుకు మహార్దశ పట్టనుందని రాష్ట్ర ప్రజా పరిధిలో కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్పేట్ విలేజ్ పరిధి పెద్ద కుడి చెరువు సుందరీ కరణ, అభివృద్ధి పనులలో భాగంగా 1.93 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చెరువులో మురుగునీరు కలవకుండా చేపడుతున్న నీటి మళ్లింపు కాలువ నిర్మాణం పనులను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తోకలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలి




**నంగునూరు, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన తహశీల్దారు కార్యాలయం ముట్టడి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీహెచ్ పీఎస్ మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుడు కట్కూరి యాదయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండలం ఇన్చార్జి ఆరెపల్లి కనకయ్య కోరారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పెన్షన్ల పెంపు అమలు చేయకపోవడం దారుణమన్నారు. దీనికి నిరసనగా తహశీల్దారు కార్యాలయం ముట్టడి, మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వీ హెచ్ పీ ఎస్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చక పోవడం దారుణమని అన్నారు. తక్షణమే వికలాంగులకు రూ.6,000లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ.4,000లు, కండరాల క్షీణత వ్యాధి కలిగిన వికలాంగులకు రూ.15 వేల పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి భూమయ్య దేవులపల్లి హరిబాబు దేవులపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మేఘ కంపెనీ సీఈవో



**మల్దకల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం భారత్ మాల(సిక్స్ లైన్ రోడ్డు) నిర్మాణ సంస్థ మేఘ కంపెనీ సీఈవో బ్రహ్మయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయానికి రూ .25,116 విరాళాన్ని అందజేశారు.అనంతరం పట్వారి అరవిందరావు అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,ఆలయ పూజారులు, అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 9180 కేసులు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత




**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి లో ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ కేసులు 26, క్రిమినల్ కేసులు 2624, ప్రీ లిటిగేషన్ కేసులు 6530 మొత్తం 9180 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని, సీనియర్ సివిల్ జడ్జ్ జి కలర్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. అశ్విని, సీనియర్ న్యాయవాదులు డి. అశోక్ రావు,జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'గ్రాండ్ పేరెంట్స్ డే'




**అమీన్పూర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** పెద్దల మాటలు చిన్నారులకు ఎంతో మేలు చేస్తాయని అకాడమిక్ హైట్స్ బచ్పన్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. శనివారం బచ్పన్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకకు పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసరావు, శిరీషా రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ రాఘవేంద్ర హాజరై చిన్నారులను, పెద్దలను ప్రోత్సహించారు. పిల్లలు వారి తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలను మురిపిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేశారు. ఆకర్షణీయమైన ర్యాంప్వాక్, ఆటలు నిర్వహించారు. ఆటలలో పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్లు బహుమతులు అందజేశారు. అనంతరం తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు తమ అనుభవాలను పంచుకొని మనవలు-మనవరాళ్లతో గడిపే మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. కొందరు పాటలు పాడగా, కొందరు నృత్యాలు చేసి వేదికను ఆనందోత్సాహాలతో మార్మోగించారు. ఈ సందర్భంగా పిల్లలు తమ పెద్దల పట్ల గౌరవం, కృతజ్ఞత, ప్రేమను వ్యక్తపరిచారు.

## ప్రజా సమస్యలపై పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను నిరంతరం కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్, భూదేవి హిల్స్, కూనమహాలక్ష్మి నగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం వెంటనే కృషి చేస్తానన్నారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రచారం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతులను కల్పించడానికి కృషి చేశానన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ, రోడ్లు తదితర మూలిక సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నందున వెంటనే అర్మతులను చేపట్టి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జుననగర్ కాలనీ సమస్యలకు పరిష్కారానికి కృషి



**కాప్రా, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** నాగార్జున నగర్ కాలనీలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు చర్ల పల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. శనివారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆమె కాలనీలో పర్యటించారు. కాలనీలోని ప్రధాన సమస్యలైన మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన మినీ డంపింగ్ యార్డును వేరే చోటుకు మార్చాలని కాలనీవాసులు కోవడంతో వెంటనే జిహెచ్ఎంసి జవాన్ రాజన్ కి సూచించారు. నాగార్జున నగర్ కాలనీ బస్ స్టాప్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు.కాన్స్టెన్సీ డెవలప్మెంట్ నిధులలోంచి మంజూరైన నాగార్జున నగర్ కాలనీ అంతర్గత రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. 300 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సాంక్షన్ అయ్యి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కాలనీ అంతర్గత రోడ్లలో ఏర్పడ్డ పాట్ హోల్స్ లొ ప్యాచ్ వర్క్ చేయించాలని ఏఈ అభిషేక్ కు, కాలనీలోని ఆరు ప్రధాన రోడ్ల ఎంట్రన్స్ లలో స్ట్రీట్ లైట్లు అమర్చాలని జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు సూచించారు. అదేవిధంగా కాలనీలోని పార్కు డెవలప్మెంట్ విషయమై చట్టపరమైన సాధ్యాసాధ్యాలను అధికారుల నుంచి సమాచారం సేకరించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాపురపు రవి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, కార్యనిర్వహణ కార్యదర్శి వెంకటేష్ గౌడ్, నాయకులు ప్రకాష్ రెడ్డి, ఉదయ్ చారి, ఈరయ్య యాదవ్, మున్ని, అరుణ, నిర్మల, నవనీత, రమాదేవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పీజీలో రిత్విక్ రెడ్డికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

- జాతీయస్థాయిలో 16వ ర్యాంక్



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల కుమారుడు డాక్టర్ రిత్విక్ రెడ్డికి నీట్ పీజీలో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారు.2019 నీట్ లో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎయిమ్స్ లో ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2025 నీట్ పరీక్షకు సొంతంగా సన్నద్ధమై జాతీయస్థాయిలో 684 మార్కులు సాధించి 16వ ర్యాంకు తెచ్చుకున్నారు. కాగా నీట్ పీజీలో అర్హత సాధించిన 7179 మందితో కూడిన రాష్ట్ర పీజీ ర్యాంకర్ల జాబితాను కాళోజి యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా సురవరం రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి వైద్య విద్యలో అత్యున్నత స్థానానికి చేరాలన్న తపన రిత్విక్ రెడ్డి తల్లి స్వప్నకు మెండుగా ఉండేది. కుటుంబ అవసరాలను తగ్గించుకొని తన కుమారుడికి ఎలాంటి ఆర్థిక లోటు పాట్లు లేకుండా చూసుకోవడంలో స్వప్న చాలా జాగ్రత్తలు తీసుకుంది. తల్లిదండ్రుల ఆశయాలు, నానమ్మ, తాతయ్యల ఆశీర్వాదాలతో డాక్టర్ రిత్విక్ రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి కృతకృత్యులయ్యారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించిన రిత్విక్ రెడ్డిని పలువురు అభినందించారు.

# వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** సిద్దిపేట నియోజకవర్గంలో ఈ సారి యాసంగి కి తలెత్తిన సమస్యలు వచ్చే వానకాలం, యాసంగి పంటకు ఉండకుండా చూడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ సారి యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయని, అధికారుల సమన్వయం తో తాత్కాలిక కాలువ ఏర్పాటు కావడం వలన కొంత ఇబ్బందులు తొలిగాయని వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువ ఏర్పాటు కావాలని అందుకు ప్రణాళికలు చెపట్టాలన్నారు. ఈ సారి 50వెల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్ట దృష్ట్యా %=ఽ -7,=ఽ-8,=ఽ%- 9 కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువ లు వెంటనే పూర్తి చేయాలాన్నరు.. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు, చందలా పూర్ లిఫ్ట్ పనులు వేంటనే ప్రారంభించాలని కోరారు, ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలి.. నంగునూర్ మండలం లోని ఘన్ పూర్ గ్రామం వద్ద నిర్మించిన ఘన్ పూర్ పంప్ హౌస్ పనులు చివరి దశలో ఉన్నాయని త్వరితగతి పూర్తి చేసి పంప్ హౌస్ని అందుబాటులోకి తేవాలని. ఈ పంప్ హౌస్ పూర్థి అవుతే వాగు అవుతలి గ్రామాలకు 3వేల ఎకరాలకు సాగు నిరందుతుందని చెప్పారు.. కస్తూరి పల్లి, గోపులా పూర్ చెక్ డ్యామ్ పనులు ప్రారంభం చేయాలని చెప్పారు, సిద్దిపేట నియోజకవర్గం లో పలు గ్రామాల సాగు నీటి సమస్యల అడిగి తెల్సుకున్నారు.. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధకిరణ్, డిఎస్ఈ నాగరాజు, ఈఈ (రంగనాయక సాగర్) గోపాల కృష్ణ, ఈఈ రమేష్ (అనంతగిరి రిజర్వాయర్), ఈఈ శంకర్ (మల్లన్న సాగర్), డిఈ చంద్రశేఖర్, ఏఈఈ ఖాజా పాల్గొన్నారు.

# పకడ్బందీగా యూరియా పంపిణీ

- మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** జిల్లాలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని, మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా సరఫరాపై జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూక్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలని, రైతులకు వస్తున్న స్టాక్ వివరాలను తెలియపరచి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలను సేకరించి వారికి యూరియాలు సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం తాగునీరు, టెంట్స్, చైర్స్, సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియా,వివిధ సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలను మండల స్థాయిలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి యూరియా పంపిణీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి పక్కాగా యూరియా పంపిణీ చేయాలన్నారు. యూరియా సరఫరా అయ్యే వాహనాల యొక్క వివరాలను పక్కాగా సమాచారం తెలుసుకొని నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు నిత్యం కేంద్రాలను తనిఖీ చేస్తూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, గణేష్, కృష్ణవేణి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అజ్మీరా శ్రీనివాసరావు, విజయ్ చంద్ర, శ్రీనివాస్,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తూకం వేయకుండా సరఫరా

- ఎమ్ఎల్ఎస్ గోదాం నుండి బియ్యం బస్తాల తరలింపు
- 50 కిలోలు ఉండాల్సిన బియ్యం బస్తాలో రెండు కిలోల వరకు తేడా
- కొన్ని బస్తాల్లో 33 నుండి 38 కిలోల ఉంటున్నాయంటున్న డీలర్లు





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మంచిర్యాల ఎమ్ఎల్ఎస్ పాయింట్ గోదాం నుండి రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా అవుతాయి. తూకం వేయకుండా బియ్యం సరఫరా చేయడంతో పేపర్ మీద రాసి పంపిన బియ్యానికి వచ్చిన బియ్యానికి 2, 3 క్వింటాల తేడా ఉంటుందని దానితో నష్టపోతున్నామని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీసీ కార్నర్ సమీపంలో ఉన్న మంచిర్యాల మండల్ లెవెల్ స్టాకిస్ట్ పాయింట్ గోదాం ఉంది. ఈ గోదాం పరిధిలో 5 మండలాలకు సంబంధించిన 142 మంది డీలర్లకు ప్రతినెల ఈ గోదాం నుండి బియ్యం సరఫరా అవుతాయి. మంచిర్యాల జైపూర్ నస్పూర్ మందమర్రి హాజీపూర్ మండలాల లోని 142 మంది రేషన్ డీలర్లకు 13వేల క్వింటాళ్ల బియ్యం రేషన్ షాపులకు ప్రతి నెల సరఫరా అవుతుంటాయి. గోదాం ఇన్చార్జి అమృత్ కుమార్ ప్రతినెల రేషన్ షాపులకు రేషన్ డీలర్ యొక్క కోటా ప్రకారం బియ్యం సరఫరా చేస్తుంటారు. నిబంధనల ప్రకారం రేషన్ బియ్యాన్ని షాపులకు పంపే ముందు తూకం వేసి పంపించాల్సి ఉన్నప్పటికీ గోదాము నుండి బస్తాలను పరిగణలోకి తీసుకొని సుమారు వంద క్వింటాళ్ల బియ్యం కోట ఉన్న రేషన్ షాపుకు 200 బస్తాలు పంపుతూ ట్రక్ సీట్ ఇచ్చి పంపిస్తారని డీలర్లు చెబుతున్నారు. రేషన్ షాపులో సంబంధిత డీలర్ బియ్యం లిఫ్ట్ చేసుకునే క్రమంలో డ్యామేజీ ఉన్న కొన్ని బస్తాలలో 10 కిలోలు 13 కిలోల బియ్యం తక్కువ వస్తున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్ని బ్యాగ్ తూకం కింద సంచికి 600 గ్రాములు బియ్యాన్ని అదనంగా ఇవ్వాల్సి ఉండగా అవి కూడా కొంతమంది డీలర్లకు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు .కొంతమంది డీలర్లకు ప్రతినెల బియ్యం కోట వచ్చినప్పుడల్లా 3 క్వింటాళ్ల బియ్యం తక్కువ వస్తున్నాయని ఆరోపిస్తున్నారు . ప్రతినెల డ్యామేజ్ సంచుల మూలంగా ఒక్కో బ్యాగులో 50 కిలోల బరువు ఉండాల్సింది పోయి కొన్ని సంచుల్లో 48 కిలోలు లేక 49 ఉంటుందని గన్ని సంచుల బరువుతో నష్టంతో కలిపి ప్రతినెల 3 నుండి 4 క్వింటాళ్ల బియ్యం తేడా వస్తుందని ఆరోపించారు. ప్రతినెల తూకం వేసి బియ్యం పంపించాలని ఇన్చార్జిని కోరినప్పటికీ ఆయన పట్టించుకోవడంలేదని డీలర్లు ఆరోపించారు.నిబంధనల ప్రకారం ఎమ్ఎల్ఎస్ గోదాం కు సీసీ కెమెరాలు ఉండాలి. కానీ ఇక్కడ గోదాం కు సీసీ కెమెరాలు లేకపోవడం అధికారులు మానిటరింగ్ పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే బియ్యం సరఫరా లో అవకతవకలు జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఎమ్ఎల్ఎస్ గోదాం కు సీసీ కెమెరాలు అమర్చాలని డీలర్లు కొడుతున్నారు. ఒక డీలర్ కు బియ్యం లోడ్ పంపిస్తే రెండు బస్తాలలో 30 కిలోల బియ్యం తక్కువ వచ్చినట్లు పేర్కొన్నారు వాటికి సంబంధించిన ఫోటోలు గ్రూపులో పంపిన సంబంధిత గోదాం ఇన్చార్జి స్పందించలేదని పేర్కొన్నారు. ప్రతి నెల ఇదే తంతు కొనసాగుతుందని నెలకు మూడు నుండి నాలుగు క్వింటాళ్ల బియ్యం తక్కువ వస్తున్నాయని వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆ డీలర్ కోరుతున్నారు.జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పందించి గోదాం నుండి బియ్యం తూకం వేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కేంద్రం మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

- సీపీఐ తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సీపీఐ తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 ఇంక్లైన్ రడగంబాల బస్తీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం పునరంకితం కావలసిన బాధ్యతను కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాలపై ఉందని అన్నారు. మరింత దృఢ సంకల్పంతో పోరాడాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు తక్షణమే జరపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా క్రిమినల్ నాన్ ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా బూటకపు ఎదురుకాల్పుల పేరుతో జరుగుతున్న నరమేధాన్ని తక్షణమే ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు పార్టీ కూడా ప్రజాస్వామిక పోరాటాలకు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధులకు నివాళులు అర్పించారు. వారు ప్రసంగిస్తూ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటాలకు కమ్యూనిస్టులు సంసిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామ్ చందర్, శనిగారపు రాజేందర్, బికేయంయు జిల్లా కార్యదర్శి డిసి మాణిక్యం, పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, సిపిఐ ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు జూపాక కొమురయ్య, పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యుడు రత్నం రాజం, కే తిరుపతి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- పుష్కర ఘాట్ ను పరిశీలించిన మంత్రి
- రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తామని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి వివేక్ పరామర్శ



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** చెన్నూరు నియోజకవర్గం రామకృష్ణాపూర్ పట్టణంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం పర్యటించారు. క్యాతనపల్లి మాజీ ఎంపీటీసీ, మాజీ కౌన్సిలర్ పుల్లూరి కళ్యాణ్, సుధాకర్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి వివేక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అమ్మ గార్డెన్ లో నివాసం ఉంటున్న చందుపట్ల సంజీవ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రబీ సీఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సిఎంఆర్ చేయాలని, గడువులోగా సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కుతున్న బియ్యం వేలం

- జనంసాక్షి కథనానికి స్పందన


ముక్కిపోతున్న 350 కోట్ల బియ్యం

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ముక్కిపోతున్న 350 కోట్ల బియ్యం అనే శీర్షికన ఈనెల 10 న ప్రచురితమైన కథనానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. రేషన్ షాపులలో గత ఆరు నెలల నుండి దొడ్డు బియ్యం నిల్వ ఉండడంతో ముక్కి పోతున్నాయని మంచిర్యాల ఒక జిల్లాలోనే 5315 క్వింటాళ్ల దొడ్డు బియ్యం రేషన్ షాపులలో నిల్వ ఉండి ముక్కిపోతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 1.75 లక్షల క్వింటాళ్ల బియ్యం ముక్కిపోయి పనికిరాకుండా పోతాయని మంచిర్యాల నుండి జనంసాక్షి ఇచ్చిన కథనానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డి ఎస్ చౌహన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపులలో దొడ్డు బియ్యాన్ని కిలోకు 24 రూపాయలు చొప్పున వేలం వేసి వచ్చిన డబ్బులను ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- తెలంగాణ స్టేట్ ఖోఖో అసోసియేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తోందని,గతంలో ఎన్నడూ లేని విధం గా క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని తెలం గాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియో జకవర్గం జఫర్గడ్ మండలం కూనూరు గ్రామంలో 44వ సబ్ జూనియర్ ఇంటర్ షిప్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు శనివారం లాంచనంగా ప్రారంభమయ్యాయి. జంగా రాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాపోటీల ను ప్రారంభించారు. అన్ని జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులనుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనం తరం ఏర్పాటుచేసిన సమావేశంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ పదేళ్లకాలంలో గతబిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు మొండి చేయి చూపిందని అన్నారు. సొంత నిధులు కోట్ల రూపాయలతో క్రీడా రంగాన్ని ప్రోత్సహిం చానని అన్నారు. తల్లితండ్రులు కూడా చదువుతో పాటు తమ పిల్లల్ని క్రీడల్లో ప్రోత్సహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుఉంటుందని అన్నారు.ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రమేష్, నాయకులు బిక్షపతి, అయోధ్య, క్రీడ నిర్వాహకులు, పెద్దఎత్తున తరలివచ్చి న క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న గోదావరి ప్రవాహం

**కాళేశ్వరం , సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద గోదావరి నదికి వరద ప్రవాహం వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతుంది. పుష్కర ఘాట్ మెట్ల పైకి వరద ప్రవాహం ప్రవహిస్తుండడంతో భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రవాహం ప్రస్తుతం 10 మీటర్లుగా నమోదయింది.

# రూ. 90వేల విలువ గల గంజాయి స్వాధీనం

- పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన గంజాయి దొంగల ముఠా



**మంగపేట (జనంసాక్షి) :** ఎవరైనా గంజాయి సేవించిన అమ్మకాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని మంగపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి వెల్లడించారు. ఆయన శనివారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం సమయంలో వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్న తరుణంలో ఒక ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా ఆటోను ఆపి క్షుణ్ణంగా పరిశీలించగా అందులో 1కిలో 820 గ్రాముల ఎండు గంజాయి కనిపించడంతో వెంటనే అప్రమత్తమైన నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేయగా ఎస్సై టివిఆర్ సూరి చాకచక్యంగా వ్యవహరించి వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా నిందితులు మణుగూరు గ్రామానికి చెందిన సతీష్, సాగర్ తమ పేర్లు అని తెలిపారు. వీరితో పాటు ఖలీమ్, దుర్గాప్రసాద్, శ్రీనాథ్ లు ఒక టీంగా ఏర్పడి సీలేరు నుండి గంజాయిని తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాల్లో అధిక ధరలకు అమ్ముతున్నామని తెలిపారు. అమ్మకాల్లో భాగంగానే రమణక్కపేట గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తికి ఇవ్వడానికి వచ్చి పట్టు పడ్డామని వారు తెలిపినట్టు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్పూర్-కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి

- రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు
- రైల్వే జీఎంకు ఎమ్మెల్యే హరీష్ బాబు సన్మానం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎకాగజ్ నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఎస్ కె శ్రీవాత్సవ తెలిపారు. శనివారం సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్లో నెలకొన్న సమస్యలను రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్లాట్ఫామ్ 3 అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు కూర్చోడానికి షెడ్లు లేవని, మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే టికెట్ కౌంటింగ్ జారీ చేయు కేంద్రాన్ని నిర్మించాలని రైల్వే సీఎంను కోరారు. సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో వందే భారత్ రైల్, యశ్వంతపూర్ రైల్, సంఘమిత్ర రైల్ నిలుపుదలకు సహకరించిన రైల్వే జీఎం శ్రీవాత్సకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందనలు తెలుపుతూ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రైల్వే సేవా సమితి నాయకులు ప్రయాగ్ తివారి, బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పవన్ బల్ దేవ, దెబ్బటి శ్రీనివాస్, శ్రీనివాస్, అరుణ్ లోయ, చీరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 సెప్టెంబర్ 2025

# రాజీ పడటమే ఉత్తమమైన రాజమార్గం

- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా

**తుంగతుర్తి సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** కక్షలు కార్పన్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్నిఅనుసరించి తమ వివాదాలను పరిష్కరించుకోవాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాదాలు అనేది తెంచుకోవాలి తప్ప పెంచుకోవద్దని అన్నారు. వివాదాలు పెంచుకోవాలంటే జీవిత కాలం కొనసాగుతాయని ఒకవేళ వివాదాన్ని పరిష్కరించుకోవాలని ఇరువర్గాలు రాజీ పడి ఒక నిర్ణయానికి వస్తే ఇరువర్గాలు కేసు గెలిచినట్లేనని అన్నారు. ఒక కేసులో రాజీ పడడం వల్ల ఆ కేసులో వర్గాలు గెలిచినట్లేనని అన్నారు. శత్రువులను పెంచుకుంటూపోతే శత్రుత్వం పెరుగుతుందని రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లేనని అన్నారు. చాలామంది వివిధ కేసుల్లో కొన్ని సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దీనివల్ల సమయం డబ్బు వృధా అవుతుంది తప్ప కక్ష దారులకు ఎలాంటి




ప్రయోజనం చేయకూడదన్నారు చిన్న చిన్న పొరపాట్లు క్షణికావేశం కారణంగా గొడవలు మనుషులు పెట్టుకొని. కేసులు దాకా వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బును వృధా చేసుకోవద్దని అన్నారు చిన్న చిన్న నేరాలు దొంగతనాలు చేసిన వారు తమ తప్పు తెలుసుకునే లోగా సంవత్సరాల తరబడి కాలయాపన జరుగుతుందన్నారు భార్య భర్తల తగాదాలు. కుటుంబ సభ్యుల తగాదాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొని తమ చుట్టూ తిరుగుతున్నారని వీటిని పెద్దల సమక్షంలో రాజీ చేసుకోవాలని అన్నారు రాజీ మార్గమే రాజ మార్గం అని అన్నారు. తగాదాలతో ఆవేశంతో ఘర్షణలు బడి కొట్టుకొని కేసులు పాలవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు మానసిక ఇబ్బందులు కూడా కలుగుతాయని అన్నారు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ లోక్ అదాలతో కక్షిదారులు ఇరువురు స్నేహపూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు ,భావోద్వేగా లేకుండా, కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప ఒకరిపై ఒకరు కేసులు పెట్టి స్టేషన్లో కోర్టుల చుట్టూ తిరగడం వల్ల డబ్బులు, సమయం వృధా అవుతాయని అన్నారు వారి సమస్యలను పరిష్కరించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే, ఒక ప్రక్క కోర్టుకు, మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని పేర్కొన్నారు. ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షి దారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు కుమారస్వామి, మల్లెపాక రవికుమార్, జిలకర చంద్రమౌళి, సతీష్, వజీర్ రాజారాంతో పాటు తుంగతుర్తి నాగారం సిఐలు ఎస్సైలు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పందించని అధికారులపై యువత ఆగ్రహం

- గ్రామానికి వెళ్లే రహదారిని తామే మరమ్మత్తు చేసిన యువకులు



**గుర్రంపోడు, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) :** గుర్రంపోడు మండలం కాల్వపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఎన్నోసార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో, గ్రామ యువకులు స్వయంగా ముందుకొచ్చి రహదారి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. స్థానిక యువకులు శ్రమదానంగా జెసిబి తో కంకర, మట్టిని సమకూర్చుకొని అలాగే రోడ్డు వెంబడి ఉన్న చెట్లను తొలగిస్తూ రహదారిని తిరిగి ఉపయోగించుకునేలా మరమ్మతులు చేసినారు. గ్రామ వృద్ధులు, మహిళలు యువత చేస్తున్న పనిని అభినందిస్తూ, ప్రభుత్వాన్ని నమ్ముకున్నాం కానీ సమస్య పరిష్కారం కాలేదు. యువత ముందడుగు వేసి గ్రామానికి ప్రయాణానికి మార్గాన్ని అందుబాటులోకి తేవడం గొప్ప విషయం అని ప్రశంసించారు.ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి, శాశ్వతంగా రహదారి మరమ్మత్తులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో ప్రజా ప్రభుత్వం



**ఉర్కొండ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రజా ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆరుకాలం పండించే రైతు కేవలం యూరియా బస్తాలకే తమ సమయానికి కేటాయించి పడిగాపులు కాస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు కూడా లేదని, స్థానిక ఎమ్మెల్యే రైతుల పట్ల కొంచెం కూడా జాలి చూపించడం లేదని ఇప్పటికైనా మేల్కొని రైతులకు న్యాయం చేయాలని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలియజేశారు.

# మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీం

- ట్రినిటీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు
- డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** మహిళలు,బాలికల రక్షణ కోసమే షీ టీం ఎల్లవేళలా పనిచేస్తుందని డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ 6నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ హాజరై, మాట్లాడారు. బాలికలకు రక్షణే ధ్యేయంగా షీ టీం పని చేస్తుందన్నారు.ఎవరైనా ర్యాగింగ్ చేసినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అసభ్యంగా ప్రవర్తించినా బాలికలు వెంటనే షీ టీంకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంట్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా తల్లిదండ్రులకు తెలియపరచాలని, తల్లిదండ్రుల వల్ల



సమస్య పరిష్కారం కాకుంటే స్కూల్ టీచర్ కు తెలియజేయాలని, అప్పటికి సమస్యకు పరిష్కారం కాకుంటే షీ టీంకు తెలియపరచాలని సూచించారు. షీ టీం ఎల్లప్పుడూ బాలికలు, మహిళలకు రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. బాలికలకు సమాజంలో ధైర్యంగా సమాజంలో మెలగాలని, సమాజంలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే విద్యార్థులలో సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ బాలికలు చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సు లాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదిగి తమ తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంపొందించాలన్నారు. సమాజంలో ఉన్నత పౌరులుగా సమాజానికి సేవ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్ఐ అజయ్ భార్గవ్, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్, స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయులు శివరాణి, శివాని, శ్రీదేవి, అవనిజ, అలివేలు, సౌజన్య, సంధ్యారాణి, ఇందుశ్రీ, వెంకటేష్, నరేష్, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ధన్వాడలో ఇత్తనాల ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలి

- రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
- రైతులకు పార్టీ అండదండలు ఉంటాయి
- రైతులెవ్వరు భయపడాల్సిన అవసరం లేదు
- గద్వాల గర్జన సభలో కేటీఆర్ వెల్లడి

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద దన్వాడ గ్రామంలో ఇత్తనాల కంపెనీని రద్దు చేయాలని కేటీఆర్ అన్నారు. శనివారము జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో శనివారము గద్వాల గర్జన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా దివాల్పూర్ లో ఏ విధంగా విత్తనాలు కంపెనీని రద్దు చేశారో అదేవిధంగా పెద్ద ధన్వాడ ఇత్తనాలు కంపెనీని రద్దు చేయాలని కంపెనీకి ఇచ్చిన లైసెన్స్ రద్దుచేసి అక్కడ ఉన్న రైతులను కాపాడాలని, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నాన్ బేలబుల్ కింద కేసులు పెట్టి 15 రోజులు జైలుకు పంపిన ఘనత వారిదేనని, రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి , ఫ్యాక్టరీ లైసెన్స్ ను రద్దు చేయాలని, రైతులకు ఇబ్బంది కలిగించిన బిఆర్ఎస్ పార్టీ,ఎమ్మెల్సీ చల్ల



వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తోపాటు తమ పార్టీ రైతుల వెంట ఉంటారని రైతులెవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రైతుల వెంట మేముంటామని ఈ సందర్భంగా కేటీఆర్ పెద్ద దన్వాడ తోపాటు 14 గ్రామాల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు ఇత్తనాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు జయరాం రెడ్డి, నర్సింలు కేటీఆర్ కు వినతి పత్రం అందజేశారు.

## డాక్టరేట్ పొందిన షేక్ జావిద్‌ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్

**వేములపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** వేములపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్‌డి పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న విషయం తెలిసిందే. మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యం లో శనివారం స్థానిక మస్జీద్ సరాయే మీరాలంలో పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహీద్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజక వర్గానికి చెందిన ముస్లిం యువకుడు ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసీస్ సమర్పించి తొలి సారి డాక్టర్ ఆఫ్ ఫిలోసోఫీ (పి.హెచ్.డి) పట్టా పొందడం అభినందనీయమ న్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు. రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల



విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జహాంగిర్ అలీ, ఎం.ఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయిూద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.

## ఐఐఐటి కళాశాలలో వసతులుపై అరా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ ఐఐఐటి కళాశాలలో వసతులు ఎలా ఉన్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శనివారం సాయంత్రం ఆకస్మికంగా ఐఐఐటి కళాశాలను సందర్శించి, హాస్టల్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎక్కడి నుంచి వచ్చారని, పదవ తరగతి లో మార్కులు ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో భోజనం ఎలా ఉందని అడగగా, ఇంటి భోజనం మాదిరిగా ఉందని విద్యార్థులు చెప్పారు. లెక్చరర్స్ పాఠ్యాంశాలు ఎలా బోధిస్తున్నారు? అర్థం అవుతుందా ? ఆయన అడిగారు. లెక్చరర్స్ మంచిగా బోధిస్తున్నారని, పాఠ్యాంశాలు చాలా బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే గారితో చెప్పారు. సమయాన్ని వృధా చేయకుండా, కలిసిమెలిసి ఉండాలని, మంచిగా చదువుకొని మహబూబ్ నగర్



ఐఐఐటి కళాశాల ప్రతిష్టను మరింత పెంచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఐఐఐటి కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు లీడర్ రఘు, యాదిరెడ్డి, రెడ్డి సేవా సంఘం సభ్యులు సురేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్‌లో నీటి కొరత

- సమస్య పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

**మొయినాబాద్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ గ్రామంలో ప్రస్తుత కాలంలో నీటితోనే అన్ని పనులు జరుగుతున్న ఈ కాలంలో నాలుగు రోజుల నుంచి మా అంజనీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో దాదాపు పదివేల మంది ప్రజలు ఉండే అతిపెద్ద గ్రామం ఈ గ్రామంలో నాలుగు రోజుల నుంచి మంచినీటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. దీనిని పట్టించుకునే నాధుడే లేకపోవడంతో ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంజుల రవి యాదవ్ మాజీ ఉపసర్పంచ్ శ్యామ్ రావు. హిమాయత్ నగర్ గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు అందినంత అందిపుచ్చుకొని



చూసి చూడనట్లు వెళ్తున్నారని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పెద్దగా కాకుండా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుచున్నారు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్సిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో భోజనంపై నిర్లక్ష్యం

- విద్యార్థుల ఆకలి కేకలు
- ఆశ్రమ పాఠశాలలో 2 గంటల ఆలస్యంగా భోజనం
- అవసరమైన బియ్యం కన్నా తక్కువ మోతాదు
- నాణ్యత లేని భోజనం పెట్టడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి హాని
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘాటుగా స్పందన
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు, విచారణ

**పినపాక, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఎల్సిరెడ్డిపల్లి (ఐలపురం) ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం భోజన ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంది. సుమారు 450 మంది విద్యార్థులు ఉన్న ఈ ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం 12:30 గంటలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అది దాదాపు 2 గంటల ఆలస్యంగా 2:30 గంటలకు వడ్డించబడింది. ఇంతకీ ఇది ఒక్కటే కాకుండా, భోజన నాణ్యత విషయంలోనూ ఘోరమైన లోపాలు కనిపించాయి. 456 మంది విద్యార్థులకు సరిపడే 83 కేజీల బియ్యానికి బదులుగా కేవలం 70 కేజీల బియ్యమే వాడటం జరిగింది. ఫలితంగా చాలామంది విద్యార్థులు ఆకలితో బాధపడాల్సి వచ్చింది. ఈ పరిణామాలపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆయన ఆశ్రమ పాఠశాలని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తర్వాత



పాఠశాల వార్డెన్, సూపరింటెండెంట్‌ల నిర్లక్ష్యంపై తీవ్రంగా స్పందించి, ఉన్నతాధికారులను సమాచారం అందించారు. అలాగే గిరిజన విద్యార్థులు ఆధారపడిన ఈ పాఠశాలలో సరైన భోజన ఏర్పాట్లు లేకపోవడం బాధాకరం ఆకలితో బాధపడే విద్యార్థుల కేకలు నాణ్యత లేని భోజనం వడ్డించడమంటే పిల్లల జీవితాలతో చెలగాటం ఆడినట్లే అని అన్నారు. ఎమ్మెల్యే జిల్లా అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, హాస్టల్‌కు నాణ్యమైన ఆహారం, సమయానికి అందుబాటులో ఉండే వంట సామాగ్రి, మెనూ ప్రకారం సరఫరా చేయాలని సూచించారు. సమస్యలపై తద్వారా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తేదీ 2025 సెప్టెంబర్ 11, 12 నాడు రాత్రి సమయంలో జరిగిన దొంగతనం గూర్చి ఇచ్చిన ఫిర్యాదుదారుడు తాడేపల్లి కృష్ణ తండ్రి విట్టల్ నివాసం గోపాల్ పెట్ గ్రామ, నాగిరెడ్డిపేట్ మండలం తేది 2025 సెప్టెంబర్ 11, 12 నాడు రాత్రి సమయం లో తన డ్రైవర్ అయిన అనిష్ యొక్క ఇంటి లో పార్కింగ్ చేసిన తన బజాజ్ పాసింజర్ ఆటో గోల్డెన్ ఎల్లో కలర్ నెంబర్ టీఎస్ 15 యూసీ 4621ను ఎవరో గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో గేటు తాళం పగల కొట్టి దొంగిలించినారు అని ఫిర్యాదు ఇచ్చారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర ఆదేశానుసారం, ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఎస్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఒక బృందం ఎల్లారెడ్డి సీఐ మరియు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సారధ్యంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కేసు దర్యాప్తు లో భాగంగా శనివారం ఉదయం వాహన తనిఖీల్లో భాగంగా మల్తుమ్మెద గేటు వద్ద తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందిని చూసి పారిపోతుండగా కానిస్టేబుల్ గంగారం మరియు హోమ్ గార్డ్ ఎం. బాలాజీ లు వారిని వెంభడించి పట్టుకొని విచారించగా నిందితులు అయినటువంటి కుమ్మరి ఇలియాస్ కనుగుల రాజు తండ్రి బాలయ్య, వయస్సు: 29 సం.లు, కులం: కుమ్మరి వృత్తి: ఆటో డ్రైవర్ మంచిప్ప గ్రామం, మోపాల్ మండలం, నిజామాబాదు జిల్లా, ఇతని పైన మొత్తం 20 కేసులు కలవు. వాటి వివరాలు కరీంనగర్ జిల్లా లో- 12, జగిత్యాల



జిల్లా లో -3, నిజామాబాదు జిల్లాలో -3, కామారెడ్డి మరియు మెదక్ జిల్లా లలో ఒక్కొక్క కేసు ఉన్నాయన్నారు.కొల్ల దుర్గరాజు తండ్రి కొల్ల హన్మంత్ వయస్సు: 30 సం.లు, కులం: కాపు రెడ్డి, వృత్తి: ఆటో డ్రైవర్ గూపన్ పల్లి గ్రామం, నిజామాబాదు మండలం మరియు జిల్లా ఇతని పై మెదక్ జిల్లా లో ఒక కేసు ఉందన్నారు. నిందితులు నాగిరెడ్డిపేట లో దొంగిలించిన ఆటోను మరియు మెదక్ లో దొంగతనం చేసిన రెండు ఆటో లు మరియు భిక్కనుర్ లో దొంగతనం చేసిన ఒక ఆటో ను మొత్తం 4 ఆటోలు లను కూడా స్వాదినం చేసుకోవడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకోవడములో చాకచక్యంగా, సమయస్ఫూర్తి తొ వ్యవహరించి నిందితులను పట్టుకున్న ఎల్లారెడ్డి సిఐ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ టీం లను మరియు నాగిరెడ్డిపేట్ కానిస్టేబుల్ గంగారం మరియు ఎం. బాలాజీలకు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.






## హెూండా మోటార్ సైకిల్ రీకాల్..

**జనంసాక్షి:**హెూండా మోటార్‌సైకిల్ ఇండియా 2019 ,2025 మధ్య తయారైన ఆఫ్రికా ట్విన్ మోటార్‌సైకిళ్లకు రీకాల్ ప్రకటించింది. ఎడమవైపు ఉన్న హ్యాండిల్‌బార్ స్విచ్‌లోని వైరింగ్‌లో సమస్యను పరిష్కరించడానికి కంపెనీ స్వచ్ఛందంగా ఈ ప్రకటన చేసింది.ఈ సమస్య హ్యాండిల్ బార్ లోపల ఉన్న హార్నెస్ వైర్ నుంచి వస్తుంది. ఇది సాధారణ స్టీరింగ్ కదలికల కారణంగా పదే పదే వంగి ఉంటుంది. కాలక్రమేణా.. ఇది వైర్ జాయింట్ల వద్ద ఎలక్ట్రిక్ సమస్యలకు దారితీస్తుంది. తద్వారా హారన్ పనిచేయకపోవచ్చని కంపెనీ గుర్తించింది. అంతే కాకుండా.. హెడ్‌లైట్‌ను లో బీమ్ నుంచి హై బీమ్‌కు మార్చడంలో కూడా ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.2026 జనవరి చివరి వారం నుంచి.. భారతదేశంలోని అన్ని హెూండా బిగ్‌వింగ్ డీలర్‌షిప్‌లు మీ బైక్ ఇప్పటికీ వారంటీలో ఉందా లేదా అనే దానితో సంబంధం లేకుండా సమస్యను పరిష్కరిస్తాయి. కస్టమర్లకు కంపెనీ కాల్స్ లేదా ఈమెయిల్స్ ద్వారా సమాచారం అందిస్తుంది. కాగా ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి కస్టమర్లే డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు. భారతదేశంలో ఆఫ్రికా ట్విన్ కోసం హెూండా రీకాల్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. నవంబర్ 2024 ప్రారంభంలో, ఫిబ్రవరి, అక్టోబర్ 2022 లలో కూడా ఈ బైకులకు కంపెనీ రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు మరోసారి రీకాల్ జారీచేయడానికి సిద్ధమైంది.

## పసిడి ప్రియులకు ఊరట..

**ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.గత కొన్ని రోజులుగా బంగారం ధరలు భారగా పెరిగాయి. అయితే శుక్రవారంతో పోలిస్తే శనివారం బంగారం ధర స్వల్పంగా తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం ధరలు ఎలా ఉన్నాయో కింద తెలుసుకుందాం.**



# జీఎస్‌టీ కోతతో ఇళ్లకు డిమాండ్

**హైదరాబాద్(జనంసాక్షి):**
పలు ఉత్పత్తులపై జీఎస్‌టీని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుందని, ఇది ఇళ్లకు డిమాండ్‌ను పెంచుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్ల సమాఖ్య 'క్రెడాయ్' అంచనా వేసింది.సిమెంట్, మరికొన్ని బిల్డింగ్ మెటీరియల్స్‌పై జీఎస్‌టీని తగ్గించడం వల్ల నిర్మాణ వ్యయం దిగొస్తుందని పేర్కొంది. సింగపూర్‌లో నిర్వహించిన క్రెడాయ్-నాట్‌కాన్ వార్షిక సమావేశం సందర్భంగా దీనిపై ప్రకటన చేసింది.జీఎస్‌టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాలు తప్పకుండా వినియోదారులకు బదిలీ కావాలంటూ.. సిమెంట్, బిల్డింగ్ మెటీరియల్స్ కంపెనీలు రేట్లను తగ్గించాలని డిమాండ్ చేసింది. జీఎస్‌టీలో 12 శాతం, 28 శాతం శ్లాబులను ఎత్తివేస్తూ, ఇందులోని వస్తు, సేవలను 5 శాతం, 18 శాతం కిందకు మారుస్తూ జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోగా, ఈ నెల 22 నుంచి ఇది అమల్లోకి రానుండడం తెలిసిందే. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో వినియోదారుల్లో సానుకూల సెంటిమెంట్ నెలకొన్నట్టు క్రెడాయ్ చైర్మన్ బొమన్ ఇరానీ తెలిపారు. పండుగల సీజన్‌కు ముందు ఇది మంచి సంకేతంగా పేర్కొన్నారు. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతోపాటు బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు, రెపో రేట్ల తగ్గింపు హౌసింగ్ డిమాండ్‌కు ప్రేరణనిస్తాయని క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ పటేల్ అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో ఇళ్ల అమ్మకాలు విలువ పరంగా పెరిగినప్పటికీ.. సంఖ్యా పరంగా (యూనిట్లు) తగ్గినట్టు చెప్పారు. అయితే జూన్ త్రైమాసికంలో జీడీపీ బలమైన వృద్ధిని నమోదు చేయడం, విధానపరమైన చర్యల ఫలితంగా రానున్న నెలల్లో ఇళ్ల అమ్మకాలు పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుబాటు ధరల ఇళ్లకు ఉన్న రూ.45 లక్షల పరిమితిని సవరించాలన్న డిమాండ్‌ను మరోసారి ప్రస్తావించారు. రూ. 45 లక్షల వరకు ఉన్న ఇళ్లపై జీఎస్‌టీ ఒక శాతం కాగా, అంతకుమించితే 5 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంపై కేంద్రం, రాష్ట్రాలు కలిపి 35-45 శాతం వరకు పన్నులు విధిస్తున్నాయని.. ఈ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని శేఖర్ పటేల్ పేర్కొన్నారు. పన్నులు తగ్గించడం వల్ల ప్రాపర్టీల ధరలు దిగొస్తాయన్నారు. క్రెడాయ్‌లో దేశవ్యాప్తంగా 13,000 మంది డెవలపర్లు సభ్యులుగా ఉన్నారు.



## ఫోన్‌పేకు రూ.21 లక్షల జరిమానా

• కారణం ఇదే..




**జనంసాక్షి:**నియమాలను ఉల్లంఘించిన బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పుడు ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పేకు భారీ జరిమానా విధించింది.'ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్' కు సంబంధించిన కొన్ని నిబంధనలను పాటించనందుకు ఫోన్‌పే లిమిటెడ్‌కు 21 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది.అక్టోబర్ 2023 నుంచి డిసెంబర్ 2024 వరకు కంపెనీ కార్యకలాపాలకు సంబంధించి సెంట్రల్ బ్యాంక్ చట్టబద్ధమైన తనిఖీ నిర్వహించినట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను పాటించకపోవడం మాత్రమే కాకుండా.. ఈ విషయంలో సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరాలను పాటించలేదని ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ కారణంగానే ఫోన్‌పేకు నోటీస్ జారీ చేయడం జరిగిందని స్పష్టం చేసింది. జరిమానా విధించినప్పటికీ.. ఇది యూజర్లపై ఎటువంటి ప్రభావం చూడదని పేర్కొంది. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఫోన్‌పే వంటి అన్ని నాన్ బ్యాంకింగ్స్, ఎస్క్రో బ్యాలెన్స్‌లలో ఏదైనా లోటు ఉంటే వెంటనే రిజర్వ్ బ్యాంక్ పేమెంట్స్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ విభాగానికి నివేదించాలి. ఎస్క్రో ఖాతా నిల్వలు.. రోజు చివరిలో వ్యాపారులకు చెల్లించాల్సిన బకాయి ఉన్న విలువ, చెల్లింపుల కంటే తక్కువగా ఉండకూడదని నిబంధనలు పేర్కొంటున్నాయి.పీపీఐ మార్గదర్శకాలను పాటించనందుకు.. రిజర్వ్ బ్యాంక్ ఫోన్‌పేకు 2019లో రూ. కోటి, 2020లో నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు రూ. 1.39 కోట్ల జరిమానా విధించింది.

## నౌకల రాకపోకలపై పూర్తి నిషేధం విధించిన అదానీ పోర్ట్స్

**జనంసాక్షి:**భారతదేశం ముడి చమురు దిగుమతిని ప్రభావితం చేసేలా అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ చర్యలు చేపట్టింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ పోర్ట్ ఆపరేటర్‌గా ఉన్న ఏపీసెజ్ యూఎస్, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్ ద్వారా ఆంక్షల్లో ఉండి రాకపోకలు సాగిస్తున్న నౌకలపై పూర్తి నిషేధాన్ని ప్రకటించింది.ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది. దేశంలో అదానీ ఆపరేట్ చేస్తున్న అన్ని ఓడరేవుల్లో ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొంది.భారతదేశ ఇంధన పోర్ట్‌ఫోలియోలో కీలకంగా ఉన్న రష్యన్ ముడి చమురు ప్రవాహంపై ఈ చర్యలు ప్రభావితం చేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అదానీ కొత్త ఆదేశాల ప్రకారం.. పాశ్చాత్య ప్రభుత్వాల ఆంక్షలకు గురైన నౌకలకు ఏపీసెజ్ టెర్మినల్స్ ప్రవేశం, బెర్తింగ్, పోర్ట్ సర్వీసులను పూర్తిగా నిషేధించింది. అందుకు అనుగుణంగా షిప్పింగ్ ఆపరేటర్లు నామినేట్ చేసిన నౌక ఆంక్షల పరిధిలో లేదని నిర్ధారిస్తూ రాతపూర్వక హామీ సమర్పించాల్సి ఉంటుంది.అంతర్జాతీయ పరిశీలన పెరగడం, షాడో ఫ్లీట్(నిబంధనలకు విరుద్ధంగా విదేశీ చమురు సరఫరా) అధికమవుతుండడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రపంచ మార్కెట్లలో చమురు సరఫరాలు, వస్తువుల ఎగుమతులు, దిగుమతులపై స్క్రూటినీ పెరుగుతున్న నేపథ్యంలో అదానీగ్రూప్ ఈమేరకు చర్యలు చేపట్టినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ చర్యల వల్ల రష్యా చమురుపై సరఫరా పరంగా ఒత్తిడి పెరుగుతుందనే వాదనలున్నాయి.ఏపీసెజ్ ఫ్లాగ్‌షిప్ టెర్మినల్స్‌లో ఒకటైన ముంద్రా పోర్ట్ భారతదేశం మొత్తం ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 10% నిర్వహిస్తుంది.

## క్వాలిటీ ఉంటే చాలు.. ఇల్లు కొనేందుకు సిద్ధం!

• విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లం
• నాణ్యమైన నిర్మాణాలకే ప్రాధాన్యం
• అందుబాటు గృహాలపై దృష్టి

**హైదరాబాద్‌జనంసాక్షి:**ధునిక సదుపాయాలు లేకపోయినా పర్వాలేదు.. ఆట స్థలాలకు స్థానం కల్పించకున్నా ఇబ్బంది లేదు.. విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లం.. అందుబాటు ధరతో పాటు నిర్మాణంలో నాణ్యత ఉంటే చాలు నగరంలో ఇల్లు కొనేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నట్లు ఓ ప్రాపర్టీ పోర్టల్ సర్వే తెలిపింది. సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులను దృష్టిలో పెట్టుకొని అందుబాటు ప్రాజెక్ట్‌లను నిర్మించాలని సూచించింది.మన దేశంలోని నగరాలు, పట్టణాల్లో సుమారు 3 కోట్ల దాకా ఇళ్లు అవసరమవుతాయి. దీంతో బడా డెవలపర్లూ అందుబాటు గృహాల వైపు దృష్టిసారించారు. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రవాస భారతీయులు, ఐటీ ఉద్యోగుల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో లేవు. దీంతో తక్కువ విస్తీర్ణం కలిగిన ఇళ్లకు, స్థానిక కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే ఇళ్లకు శ్రీకారం చుట్టారు.నగరానికి చెందిన పలు నిర్మాణ సంస్థలు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించడం మొదలుపెట్టాయి. ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, కొంపల్లి, శామీర్‌పేట వంటి పలు ప్రాంతాల్లో రూ.45 లక్షల్లోపు ఫ్లాట్లు కొనేవారు బోలెడుమంది ఉన్నారు. కానీ, ఈ తరహా నిర్మాణాలు చేపట్టేవారి సంఖ్య తక్కువగా ఉంది. నేటికీ హైదరాబాద్ నిర్మాణ రంగం ఐటీ ఉద్యోగుల కొనుగోళ్ల మీదే ఆధారపడి ఉంది. ఇతర నగరాలతో పోలిస్తే నగరంలో రేట్లు తక్కువగా ఉండటం. పెట్టుబడి కోణంలో ఆలోచించేవారు

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.37 | ₹ 5.39 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,01,900 | ₹ 1,11,170 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)


హైదరాబాద్

₹ 1,43,000

# యూకేలో మహిళపై అత్యాచారం

### 'మీ దేశానికి వెళ్లిపో' అంటూ హెచ్చరికలు!

**లండన్(జనంసాక్షి):**అమెరికాలోని డల్లాస్ నగరంలో ఎన్నారైను హత్య చేసిన ఘటన మరువకముందే.. యూకేలో మరో దారుణం చోటు చేసుకుంది. బ్రిటన్‌కు చెందిన సిక్కు మహిళపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు.యూకేలోని ఓల్డ్‌బరీ టౌన్‌లో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 20 ఏళ్ల బ్రిటన్ సిక్కు మహిళపై అత్యాచారానికి పాల్పడటమే కాకుండా ' ఇక మీ దేశానికి వెళ్లిపో' అంటూ హెచ్చరించడం తీవ్రంగా కలకలం రేపుతోంది.దీనిపై ఫిర్యాదు చేసిన సదరు బ్రిటన్ మహిళ.. వారు జాత్యహంకారవాదులుగా పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడింది కచ్చితంగా జాత్యహంకార వాదులేనని తీర్మానించుకున్న పోలీసులు.. దీనికి ప్రజల నుంచి సహకారం కావాలన్నారు. ప్రస్తుతం సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్న పోలీసులు.. ఫోరెన్సిక్ ఆధారాలు సంపాదించే పనిలో ఉన్నారు. దీనిపై దర్యాప్తు జరుగుతున్నట్లు యూకే పోలీస్ అధికారి ఒకరు వెల్లడించారు.ఈ ఘటన పాల్పడిన ఇద్దరు అనమానితులను తెల్లవారిగా పోలీసులు గర్తించారు. అందులో ఒకరు క్లీన్‌షేవింగ్ హెడ్‌తో డార్క్ కలర్ టీషర్ట్ ధరించగా, మరొకరు గ్రే కలర్ టాప్‌ను ధరించినట్లు పోలీసుల ప్రాథమిక ఆధారాల ద్వారా తెలిసింది. ప్రధానంగా సిక్కు కమ్యూనిటీని టార్గెట్ చేసే ఈ దాడులు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గత నెలలో కొంతమంది సిక్కు యువకుల్ని వేధింపులకు గురి చేసిన ఘటన సైతం ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పుడు ఓ సిక్కు మహిళపై అత్యాచారానికి పాల్పడటం అక్కడ ఉండే సిక్కు మతస్తుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. దీనిపై పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత పెంచుతామని యూకే పోలీసులు స్థానికులకు భరోసా ఇచ్చారు.ఈ ఘటనను బ్రిటీష్ ఎంపీ ప్రీత్ కౌర్ గిల్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల కాలంలో బహిరంగంగానే జాత్యహంకార జాఢ్యం విస్తృతమైనట్లు పేర్కొన్నారు. ఇది కచ్చితంగా తీవ్రంగా పరిగణించాల్సిన అంశంగా స్పష్టం చేశారు.అత్యాచారానికి పాల్పడటంతో పాటు ఆమె ఇక్కడికి చెందినది కాదంటూ జాత్యహంకార వాదులు చేసిన వ్యాఖ్యలను బర్మింగ్‌హామ్ ఎడ్జ్‌బాస్టన్‌కు చెందిన మరో ఎంపీ తప్పుబట్టారు. ఇది తీవ్రమైన హింసాత్మక చర్య అని, ఆమె ఇక్కడిది కాదు.. మీ దేశానికి వెళ్లిపో అంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'మన సిక్కు సమాజానికే కాదు.. ప్రతి సమాజానికి సురక్షితంగా, గౌరవంగా జీవించే హక్కు ఉంది. ఓల్డ్‌బరీలోనైనా బ్రిటన్‌లో ఎక్కడా కూడా జాత్యహంకారానికి ,స్త్రీ ద్వేషానికి స్థానం లేదు' అని పేర్కొన్నారు.



## రష్యాలో మళ్లీ భారీ భూకంపం

**మాస్కో(జనంసాక్షి):**రష్యాలో మరోసారి భూమి కంపించింది. కామ్చాట్కా ప్రాంతానికి తూర్పు తీరంలో భూకంపం చోటుచేసుకుంది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదు అయ్యింది.ఈ విషయాన్ని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ వెల్లడించింది. ఈ క్రమంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. సునామీ వచ్చే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.ఇక, ఇటీవల ఇదే ప్రాం తంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించిన విష యం తెలిసిందే. నాడు భూమి కంపించిన సమయం లో స్వల్పంగా సునామీ వచ్చింది. తాజా భూకంపం నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.








## వంతారాపై సుప్రీంకోర్టు విచారణ..

### సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ

**జామ్‌నగర్(జనంసాక్షి):**గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం వంతారాలో చట్టవిరుద్ధంగా జంతువులను కొనుగోలు చేశారనే ఆరోపణలపై నిజనిర్ధారణ విచారణ నిర్వహించడానికి సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది.జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ రిపోర్ట్‌ను రికార్డ్ చేసింది.దర్యాప్తులో భాగంగా సిట్ బృందం వంతారాలో మూడు రోజులు గడిపింది. విచారణలో భాగంగా బృందానికి సహకరించడానికి అనేక రాష్ట్ర అటవీ శాఖల సీనియర్ అధికారులతో సహా అనేక ఇతర దర్యాప్తు సంస్థలను నియమించింది. ఇన్వెస్ట్‌గేషన్ సందర్భంగా వంతరా సీనియర్ సభ్యులను సుదీర్ఘంగా ప్రశ్నలు అడిగి ధ్రువపత్రాలు సేకరించింది.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలోని సిట్.. పిటిషనర్ సీఆర్ జయ సుకిన్ లేవనెత్తిన ఆరోపణలపై నిజనిర్ధారణ విచారణ జరిపింది. వన్యప్రాణుల రెస్క్యూ, పునరావాస సదుపా యాన్ని నిర్వహించే ముసుగులో ఏనుగులు, పక్షులు, అంతరించిపోతున్న జాతులతో సహా చట్టవిరుద్ధంగా జంతువులను కొనుగోలు చేసిందని పిటిషన్‌లో ఆరోపించారు. వన్యప్రాణుల రక్షణ చట్టాలు, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలు, జంతు సంక్షేమ ప్రమాణాలకు వ్యతిరేకంగా జంతువులను కేంద్రంలోకి తరలించారని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై వంతారా స్పందిస్తూ చట్టపరంగా మూగజీవులను కాపాడేందుకు పక్కాగా చర్యలు పాటిస్తున్నట్లు స్పష్టం చేసింది. 'సుప్రీంకోర్టు ఉత్తర్వులను గౌరవిస్తున్నాం. పారదర్శకతతో చట్టాన్ని పూర్తిగా పాటించడానికి వంతారా కట్టుబడి ఉంది' అని వంతారా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25, 2025న సిట్‌ను ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు, సెప్టెంబర్ 12 లోగా తన ఫలితాలను సమర్పించాలని ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సిట్ తన నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది.అనంత్ అంబానీ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 3వేల ఎకరాల్లో వంతారా పేరుతో కృత్రిమ అడవిని ఏర్పాటు చేశారు.

## ఘర్షణలు జరిగి రెండేళ్ల తర్వాత పర్యటనలా?

ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.




# ఆ యాప్ లేకుంటే నేపాల్ ఇంకా అగ్నిగుండంగానే రగులుతూ ఉండేదే!

**కాఠ్మండూ,జనంసాక్షి:**కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని నేపాల్ ప్రభుత్వం(గత) 26 సోషల్ మీడియా యాప్‌లపై విధించిన నిషేధం.. ఆ దేశంలో అలజడిని సృష్టించింది. జెడ్ జనరేషన్ యువత వీధుల్లోకి చేరి నిరసనలు చేపట్టడం..వాటిని అదుపు చేసే క్రమంలో హింస చెలరేగి 51 మంది మరణించడం.. యాప్ బ్యాన్ ఎత్తివేత.. అయినా శాంతించని యువత.. ప్రధాని రాజీనామా.. ఆపై ఆందోళనకారుల ఛాయిస్ ప్రకారం తాత్కాలిక ప్రధాని ఎంపిక.. ఇదంతా పదిరోజుల వ్యవధిలోనే చకచకా జరిగిపోయింది. అయితే సో.మీ. బ్యాన్ నేపథ్యంలో ఆందోళనకారులు డిస్కార్డ్ అనే చాట్ ప్లాట్‌ఫారమ్‌ను భలేగా ఉపయోగించారు. ఒకవేళ ఈ యాప్ గనుక లేకుండా ఉంటే.. నేపాల్ ఇంకా అగ్నిగుండంగా రగిలిపోతూ ఉండేదేమో అనే చర్చా నడుస్తోందక్కడ. పాలన పేరిట ఇన్నేళ్లుగా కొనసాగిన అవినీతికి నేపాల్ యువత ఎలాగైనా చెక్ పెట్టాలనుకుంది. ఆందోళనలను ఉధృతంగా జరిపి ప్రభుత్వం మెడలు వచ్చింది. అయితే ఈ ఆందోళనలను సమన్వయపర్చుకోవడానికి డిస్కార్డ్ యాప్‌నే నిరసనకారులు ఉపయోగించుకున్నారు. అంతేకాదు.. కేపీ శర్మ ఓలీ రాజీనామా తర్వాత.. తమ ఆకాంక్షలకు అనుగుణంగా నాయకుడ్ని ఎన్నుకునే క్రమంలోనూ ఈ వేదికనే ఉపయోగించుకున్నారు.అనే యాప్ గురించి మిలెనియల్స్‌కు పెద్దగా పరిచయం లేకపోయినా.. యువత మాత్రం సౌకర్యవం తమైన, విశ్వసనీయమైన వేదికగా భావిస్తోంది. డిస్కార్డ్ అనేది 2015లో ప్రారంభమైన డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్. ఇది గేమర్ల కోసం ఆటల మధ్యలోనే స్నేహితులతో చాట్ చేయడానికి రూపొందించబడిన ఒక యాప్. అయితే.. 2020లో మహమ్మారి సమయంలో %+వఅ్గ% యువతలో ఇది విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. %ణఱంఎశీతీం% ద్వారా వినియోగదారులు సర్వర్లు అనే కమ్యూనిటీలు ఏర్పాటు చేసి.. టెక్స్ట్, ఆడియో, వీడియో చానెల్స్ ద్వారా చర్చలు జరపడం ప్రారంభించారు. స్క్రీన్ షేరింగ్, స్ట్రీమింగ్, మోడరేషన్ టూల్స్ వంటి ఫీచర్లు కూడా వీటిలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సర్వర్‌లో గరిష్టంగా 5 లక్షల మంది చేరవచ్చు, కానీ ఒకేసారి 2.5 లక్షల మంది మాత్రమే యాక్టివ్‌గా ఉండగలరు. అందుకే నేపాల్ యువత ఉద్యమానికి దీన్నొక వేదికగా మల్చుకుంది.
వీపీఎన్ సాయంతో..

### సాధారణంగా వీపీఎన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?..

మిగతా వాళ్ల సంగతి ఏమోగానీ.. నేపాల్ యువత మాత్రం ఈమధ్య దీనిని తాజాగా నిరసనలకే ఉపయోగించింది. వీపీఎన్ సాయంతో అందుబాటులోకి తెచ్చుకుంది. ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్‌లలో ఉన్నట్లు ఎండ్‌లెస్ ఫీడ్‌లు లేకుండా.. వాట్సాప్ కంటే ఎక్కువ ఫీచర్లతో ఉండడం వల్లే దీనిని రైట్‌ఛాయిస్‌గా అక్కడి యువత భావించింది. అలా.. అనే %ణఱంఎశీతీం% సర్వర్‌లో 145,000 మందికి పైగా సభ్యులుగా చేరారు. ఈ సర్వర్‌లో చర్చలు, అనౌన్స్‌మెంట్స్, ఫ్యాక్ట్ చెక్, హెల్ప్‌లైన్‌లు వంటివి కొనసాగించింది. వారు ఏర్పాటు చేసిన సర్వర్లలో ఇన్‌ఫర్మేషన్ సులభంగా పాసయ్యింది. పెద్ద సంఖ్యలో సభ్యులు చర్చలు జరిపేందుకు ఇదొ కీలక వేదికగా నిలిచింది. ఇది ఇక్కడితోనే ఆగిపోలేదు. నేపాల్ తాత్కాలిక నాయకత్వం విషయంలో ఏర్పడిన గందరగోళాన్ని డిస్కార్డే తొలగించింది!. మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీ, నేపాల్ పవర్ హౌజ్‌గా పేరున్న కుల్మన్ ఘీసింగ్, రాపర్ బాలేంద్ర షా(బాలెన్), ఇలా పలువురి పేర్లతో ఓ డైలామా ఏర్పడగా.. డిస్కార్డ్ జరిగింది ఓటింగ్ ద్వారా స్పష్టత తెచ్చుకుంది. అంతేకాదు.. ఈ యాప్ ద్వారానే ప్రతిపక్షాన్ని కూడా సమన్వయపర్చుకుని.. రాజకీయ అనిశ్చితిని తొలగించింది. ఈ ఓటింగ్‌ను పర్యవేక్షించిన శశ్వత్ లామిచ్ఛానే కూడా ఈ విషయాల్ని ధృవీకరించారు.ఇక డిస్కార్డ్‌లో ఓటింగ్ బుదవారం పూర్తైంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ప్రకారం.. 50 శాతం ఓట్లు సుశీల్ కార్కీకే పడ్డాయి. ఆ మరుసటి రోజు ఆమె నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆర్మీచీఫ్ అశోక్ రాజ్ సిగ్దెల్‌ను కలిశారు. అలా నేపాల్ తాత్కాలిక ప్రధాని ఎపిసోడ్‌లో ఉత్కంఠ వీడింది. అయితే.. ఇండియా టుడే ఓఎస్ఐఎన్‌టీ సర్వే ప్రకారం ఈ ఓటింగ్‌లో పాల్గొన్నవాళ్లంతా నేపాల్ పౌరులేనా? అనే అనుమానాలు వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది. అమెరికాలో దాదాపు 25 కోట్లు, బ్రెజిల్‌లో ఐదున్నర కోట్ల యూజర్లు ఉన్నారు.ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది. అమెరికాలో దాదాపు 25 కోట్లు, బ్రెజిల్‌లో ఐదున్నర కోట్ల యూజర్లు ఉన్నారు. ఆ తర్వాత భారత్‌లోనూ ఐదు కోట్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ లిస్ట్‌లో కెనడా, ఫిలిప్పీన్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ ప్లాట్‌ఫారమ్ విండోస్, మాక్‌ఓఎస్, ఆండ్రాయిడ్, ఐవోఎస్, లైనక్స్ వెబ్ బ్రౌజర్లలో కూడా అందుబాటులో ఉంది. ప్రస్తుతానికి 30కి పైగా భాషల్లో అందుబాటులో ఉంది, అందులో తెలుగు మాత్రం లేదు. డిస్కార్డులో గేమింగ్ మాత్రమే కాదు.. పౌర ఉద్యమాలు, రాజకీయ చర్చలు నడుస్తున్నాయి. సొంత సర్వర్‌తో క్రియేటివ్ కమ్యూనిటీలు నిర్మించుకునేందుకు వీలుగా ఉండడంతోనే ఇది సాధ్యమవుతోంది. అంత నిషేధంలోనూ యువతకు డిస్కార్డ్ యాప్ ఒక గళం ఇచ్చింది. ఒకవేళ ఈ యాప్‌ను జెన్ జెడ్ యువత గనుక సమర్థవంతంగా ఉపయోగించుకుని గనుక ఉండి ఉంటే.. నేపాల్ ఉద్యమం అసంఘటితంగా, అస్పష్టంగా, మరింత హింసాత్మకంగా మారిపోయే అవకాశం ఉండేదేమో!.

## ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు

మొదటి దశలోనే రూ 111 కోట్లతో మహా మండపం,నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ,కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ప్రారంభం కానున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు కూడ సిద్ధం కానున్నయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు చేయనున్నారు. ఆలయం వద్ద రూ 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.




# రాజన్న క్షేత్రానికి ఆధునిక సొబగులు



## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయ అభివృద్ధికి అడుగులు

రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీటీడీఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ,అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి,రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతున్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**

### ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..

రూ 35.25 కోట్లతో అన్న దాన సత్ర భవనం నిర్మాణం జరుగబోతుంది.ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం,ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

### వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం

**ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే**

ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో వేములవాడను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు, సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నామన్నారు. భక్తులకు సులభంగా, వేగంగా దర్శనం కల్పిస్తామన్నారు.



- వీటీడీఏ ద్వారా ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం
- మొదటి దశలో రూ.111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు
- రూ 35.25 కోట్లతో అన్నదానసత్ర భవన పనులు ప్రారంభం
- రూ 47.86 కోట్లతో 80 ఫీట్లతో రోడ్డు విస్తరణ
- 2027 వరకు రూ.700 కోట్లతో పనులన్ని పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యం

వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతుల అనుమతులతో ఆలయ అర్చకులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.

### మార్గం.. సుగమం..

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఆప్పుడు ఉన్న 30 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విటిడిఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణలో ఇండ్లు,దుకాణాలు కోల్పోతున్న నిర్వాసి తులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేసా రు. మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

### త్వరలో కొత్త నిర్మాణాలు

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద రూ 150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, రూ 3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

### భీమేశ్వర ఆలయంలో పనులు

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ 3 కోట్ల 44 లక్షల తో కల్యాణ మండపం, హోమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.



### పనులపై ప్రత్యేక పర్యవేక్షణ

వేములవాడ ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వీటీడీఏ వైస్ చైర్మెన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజే శ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

### రాజన్న కోడెల సంరక్షణపై దృష్టి

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీసీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేశారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని కోడెలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. కోడెలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులోకి రానుంది.

### ప్రణాళిక ప్రకారం పనులు : జిల్లా కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీటీడీఏ ఆద్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాము.



ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలు అన్ని రకాలుగా సహకరించారని జిల్లా కలెక్టర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇంట్లో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రమాకాంత్ తన సిబ్బందితో కలిసి తనికి చేశారు అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దగంటి అంజయ్య అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు గుర్తించారు. అనంతరం అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## రైతుకు యురియా బస్తా అందించని కాంగ్రెస్ దగా ప్రభుత్వం

**సకాలంలో రైతులకు యూరియా అందించాలి**
**లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**
**మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**ఆర్మూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
రైతులకు ఒక్క బస్తా యూరియా అందించలేని కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం కాదని, రైతు దగా ప్రభుత్వమని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి పొట్ట దశలో ఉందని వారం రోజుల్లో యూరియా కొరత తీర్చినట్లయితే పంట దిగుబడి తగ్గి రైతులకు తీవ్ర ఆర్థిక ఇబ్బంది ఏర్పడుతుందని వేముల ఫైర్ అయ్యారు. రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం చేతకానోడికి లక్షల కోట్లు ఖర్చుపెట్టి మూసి రివర్స్ పంపింగ్,ఫ్యూచర్ సిటీ,డల్లాస్ నగరం కడతామని బుడ్డర్ఖాన్ మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ,కేటీఆర్ ను,హరీష్ రావును ఎప్పుడు జైల్లో పెడదామన్న ఆలోచన తప్ప రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రెండేళ్లలో రెండు లక్షల 20వేల కోట్ల అప్పు చేసి కూడా రోడ్లపై ఉన్న ఒక్క గుంత కూడా పూడ్చలేదన్నారు. నాలుగు లక్షల కోట్లతో ఒక్క ప్రాజెక్టు, బ్రిడ్జి కట్టిన దాఖలాలు లేవన్నారు. సకాలంలో రైతులకు వెంటనే యూరియా సరపరా చేయాలని లేని పక్షంలో రైతులతో, మహిళలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

## 'సెప్సిస్' ప్రజలకు అవగాహన అవసరం


**అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో,13 సెప్టెంబర్ (జనంసాక్షి):**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్సిస్ కారణంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని డా.చంద్ర శేఖర్ తెలిపారు. సెప్సిస్ దినోత్సవం సందర్భంగా సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరునాధర్, డాక్టర్ సంతోష్ దంగేటి కార్డియో తురాసిక్, వాస్క్యూలర్ సర్జన్లతో కలిసి మాట్లాడుతూ... సెప్సిస్ పై అవగాహన పెంచడం అత్యంత అవసరమని తెలిపారు. శరీరంలో ఇన్ఫెక్షన్ ఎక్కువయ్యి రక్తంలో వ్యాపించడం వలన శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడం సెప్సిస్ అని, ఇది అత్యవసర వైద్య పరిస్థితి అని తెలిపారు. సెప్సిస్ ప్రధాన లక్షణాలు అధిక జ్వరం లేదా చల్లర్లు, శ్వాసలో ఇబ్బంది, గుండె వేగం పెరగడం, గందరగోళం లేదా అయోమయం ఉంటుందని, ఎలాంటి ఇన్ఫెక్షన్ వచ్చిన వెంటనే సరైన వైద్య చికిత్స తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడం అత్యంత ముఖ్యమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ ప్రజలకు సందేశమిస్తూ, సెప్సిస్‌ను సమయానికి గుర్తించి, వెంటనే సరైన వైద్య సహాయం పొందడం ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య మైక్రోబయాలజిస్ట్, క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ సునీల్, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో 8వేల కోట్ల బోధనా ఫీజులు, ఉపకారవేతనాలు

- బకాయిలను సత్వరమే విడుదల చేయాలి
- 15 నుండి ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు
- రాష్ట్ర ప్రభుత్వ తీరు పట్ల చెవిలో పూలతో నిరసన




**హైదరాబాద్, (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, బీఈడీ, ఫార్మా, పాలిటెక్నిక్ తదితర వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల బోధన, ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుండి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ), ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) వృత్తి విద్యా కళాశాలలు చేపట్టనున్న కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ప్రకటించారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు చెవిలో పూలు పెట్టుకుని వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యశాఖ మంత్రిగా ఉండి కూడా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం దుర్మార్గమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-25 విద్యాసంవత్సరం నాటికే రూ.7000 కోట్లకుపైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. మరల ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి 1000కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.
రాష్ట్రవ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దసరా పండగ లోపే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు కె. కళ్యాణ్,రాజ్ కుమార్, మహేష్, విశాల్, నితిన్,కార్తీక్, భరద్వాజ్, రాణా, నదీమ్, కిషోర్,ప్రభాకర్, సుధీర్ లతో పాటు 20మంది పాల్గొన్నారు.

## అరకొరగా బస్సులు... వేలాడుతూ ఫీట్లు చేయాల్సిందే

### ఆర్టీసీ సేవలపై ప్రజల ఆగ్రహం

- జిల్లాలోని తండాల పరిస్థితి మరీ అధ్వానం
- బస్సులు రాక మండల ప్రజల అగచాట్లు



**గంభీరావుపేట సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** అకాల వర్షాలకు రోడ్లు కొట్టుక పోవడంతో మరమ్మతులు లేక బస్సులు అరకొర నడవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు ఇబ్బందికరంగా మారిపోయింది అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వివిధ పాఠశాలలో చదువుకునే పిల్లలకు మండలానికి స్కూల్ టైం కు బస్సు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బడి బస్సులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పలు మార్గాల్లో బస్సు సర్వీస్‌లు లేవు. ఉన్న రూట్లలో సమయానికి రాక ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. సమయానికి బస్సులు రాకపోవడంతో పాఠశాలలకు వెళ్లలేక పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. మండలంలోని డిగ్రీ కాలేజ్ జడ్పీ, ఉన్నంత పాఠశాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యనభ్యసించడానికి వేలాది మంది విద్యార్థులు రోజూ పాఠశాలలకు వస్తుంటారు. పరిసర గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు నిత్యం వచ్చిపోతుంటారు. అవి సరిపోకపోవడంతో జిల్లాలోని ఆయా గ్రామాలకు బస్సులు లేక అక్కడి విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో, సైకిళ్లపై వస్తున్నారు. తండాల్లోని గిరిజన విద్యార్థులు సైకిళ్లపై, నడుచుకుంటూ పాఠశాలలకు వస్తున్నారు, బస్సులు వేయాలని పలుమార్లు విద్యార్థులు, మండల ప్రజలు,డిపో మేనేజర్ చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మండలంలోనిలింగన్నపేట కొత్తపెల్లి, కోలామర్ధి, ముస్తాబాద్, నాగంపేట దమ్మనపేట్, పొన్నాల పల్లె, మండలంలోని అన్ని గ్రామాల నుండి సరైన టైమ్‌కు రాక పోవడంతో విద్యార్థులు ఆటోలు, సైకిళ్లపై పాఠశాలలకు వెళ్తూ అవస్థలు పడుతున్నారు అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా సిద్దిపేట, సిరిసిల్ల, డిపో మేనేజర్లు స్పందించి, వెంటనే గంభీరావుపేట మీదగా బస్సులు నడపాలని స్థానికులు కోరుతున్నారు,

## ఆర్టీసీ సేవలను ప్రజల వద్దకు చేర్చాలి

- యాత్రాదానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్లతో సమావేశం.. సలహాలు, సూచనల స్వీకరణ



**హైదరాబాద్, (జనంసాక్షి) :** టీజీఎస్ఆర్టీసీ సేవలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్‌లకు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ సూచించారు. సామాజిక బాధ్యతగా వినూత్న ఆలోచనతో ఇటీవల ప్రారంభించిన యాత్రాదానం ప్రాధాన్యతను వివరించడంతో పాటు పెళ్లిళ్లు, శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్, కార్గో సేవలపై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. వ్యక్తుల ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు యాత్రదానంలో భాగంగా తీసుకెళ్లేందుకు డిపోల వారిగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. టీజీఎస్ఆర్టీసీ యాత్రాదానం కార్యక్రమానికి దాతలు ముందుకు వస్తుండటం అభినందనీయమన్నారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో శనివారం రాష్ట్రస్థాయి విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్ల సమావేశం జరిగింది. డిపోనకు ముగ్గురు చొప్పున విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్లు హాజరైన ఈ సమావేశంలో.. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉన్నతాధికారులతో కలిసి రీజియన్ల వారీగా వారి నుంచి సలహాలు, సూచనలను ఆయన స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్ల పనితీరును మెచ్చుకున్నారు. ఈ ఆర్థిక ఏడాదిలో 21 వేలకు పైగా అద్దెకు బస్సులను బుకింగ్ చేశారని, ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఉందని అభినందించారు. రాబోయే రోజులు సంస్థకు ఎంతో కీలకమని, బతుకమ్మ, దసరా, దీపావళి, క్రిస్మస్‌తో పాటు సంక్రాంతి పండుగకు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సూచించారు.
టీజీఎస్ఆర్టీసీ ఇటీవల ప్రవేశపెట్టిన టూర్ ప్యాకేజీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, త్వరలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన అయోధ్య, వారాణాసి, తదితర టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలతో మమేకమవుతూ.. క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలని వీబీవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీలు మునిశేఖర్, వెంకన్న, సోలోమాన్, ఖుస్రోషాఖాన్, రాజశేఖర్, సీటీఎంలు శ్రీదేవి, శ్రీధర్, సీపీఎం ఉషాదేవి, సీఈఐటీ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. బస్సుల రాకపోకలు, సమయాలు, కొత్త రూట్‌లు, కొత్త సర్వీస్‌లు, సమస్యలు, తదితర అంశాల గురించి సమాచారాన్ని సేకరిస్తూ.. ఆ సమాచారాన్ని పై అధికారులకు చేరవేస్తున్నారు. గ్రామాల్లో పెళ్లిళ్లు, శుభకార్యాలు, జాతరల వివరాలను సేకరించి.. రద్దీ ఎక్కువగా ఉంటే అందుకు తగ్గట్టుగా బస్ ట్రిప్పులను పెంచాలని అధికారులకు చెప్తున్నారు. అలాగే పెళ్లిళ్లు, శుభకార్యాలకు తమ అద్దె బస్సులను ఉపయోగించుకోవాలని ప్రజలకు వివరిస్తున్నారు.

# జీవో 68ని రద్దుచేసి హెూర్డింగ్ ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలి

### సీఎం రేవంత్‌కు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ వినతి



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : తెలంగాణ ఔట్‌రోడ్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బృందం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి వినతి అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జాన్‌వెస్లీ ఓ లేఖ రాశారు. ఈ అంశంపై గత జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో జీవో 68ని రద్దు చేస్తాం. హెూర్డింగ్‌లపై అధికార పార్టీ గుత్తాదిపత్యాన్ని తొలగించి వాటిపై ఆధారపడిన కుటుంబాల వారిని రక్షిస్తాం, చేయూతనిస్తాం అని పేర్కొన్నట్టు గుర్తుచేశారు. రెండేళ్లు కావొస్తున్నా ఇప్పటివరకు దానిపై ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. ఈ పరిశ్రమల ప్రకటనలపై వచ్చిన పన్నులతో స్థానికంగా రోడ్లు, వీధి దీపాలు, ఇతర అభివృద్ధి పనులు జరిగేవని, కానీ 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నం.68ని తెచ్చి హెూర్డింగ్ ఏజెన్సీలను రద్దు చేసిందని తెలిపారు. వారికి ఇష్టమైన మూడు పెద్ద ఏజెన్సీలకే లాభం కట్టబెట్టేందుకు పూనుకున్నదని తెలిపారు. చదువుకుని, ఉద్యోగాలు రాక జీవనోపాధి కోసం నిరుద్యోగులు పెట్టుకున్న ఈ 209 ఏజెన్సీల్లో ఉన్న సుమారు 50వేల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని, ఏజెన్సీలన్నీ తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయాయని, పైగా గుత్తాధిపత్యంతో నడిపే రెండు ఏజెన్సీలు అసోసియేషన్ వాళ్ళని బెదిరింపులకు గురిచేస్తున్నాయని తన దృష్టికి వచ్చినట్టు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. ఈ మూడు ఏజెన్సీలు మాత్రమే ఉండడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పూర్తిగా పడిపోయిందని, సదరు శాఖకు మంత్రి సీఎం కాబట్టి యాడ్ ఏజెన్సీ అసోసియేషన్ వారిని పిలిచి చర్చించాలని కోరారు. చిన్న, పెద్ద తేడా లేకుండా హెూర్డింగ్ ఏజెన్సీలను పునరుద్ధరించేందుకు జీహెచ్‌ఎంసీతో పాటు, తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలకు కొత్త ప్రకటనల విధానాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని, చిన్నచిన్న ఏజెన్సీలు కూడా వ్యాపారం చేసుకునేలా టెండర్ల ప్రక్రియ ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# అంధ విద్యార్థికి 'జగ్గారెడ్డి' చేయూత

- రూ.7.50 లక్షలు సాయం.. స్మార్ట్ ఫోన్ అందజేత
- విద్యార్థి పాడిన పాటలకు మంత్రముగ్ధులైన జగ్గన్న



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరొకసారి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. ఇటీవల కాలంలో బాధితులకు భారీ నగదు సాయం అందిస్తున్న ఆయన.. ఓ అంధ విద్యార్థి కుటుంబ పరిస్థితిని విని చలించిపోయారు. దీంతో 7.50 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆ విద్యార్థి అద్భుతమైన గొంతుతో పాటలు పాడుతుంటే విని మురిసిపోయారు. పౌరాణిక గాథలు, కథలు చెబుతుంటే ఆసక్తిగా విని శభాష్ అని అభినందించారు.

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండలంలోని లొంకా తాండాకు చెందిన వికాస్ నాయక్ నిజామాబాద్ పట్టణంలోని స్నేహ సొసైటీకి చెందిన అంధుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. అతను మూడేళ్ల వయసులో అనారోగ్యంతో చూపును కోల్పోయాడు. వికాస్ అద్భుతంగా పాటలు పాడుతాడు. కొమరెల్లి మల్లన్న, బీరప్ప , రాముడు, సీత, హనుమంతుడు వంటి వాటి పౌరాణిక గాథలను, కథలు కూడా చెబుతాడు. పాటల రూపంలో ఆ కథనాలను వినిపించడంలో మంచి ప్రావీణ్యం పొందాడు. టీవీలో వచ్చే కార్టూన్ క్యారెక్టర్ ల డైలాగ్స్ ను అచ్చు గుద్దినట్లు అనుకరించి చెప్పగలడు. ఇదిలా ఉండగా వికాస్ తన అమ్మ కవిత, తాత, అమ్మమ్మ, పెద్దమ్మలను వెంటబెట్టుకుని జగ్గారెడ్డిని కలవడానికి సంగారెడ్డి వచ్చారు. తన కుటుంబం తీవ్రఇబ్బందుల్లో ఉన్నదని జగ్గారెడ్డితో తన బాధను చెప్పుకున్నారు. తన తండ్రికి రెండు కిడ్నీలు పాడై రెండేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని చెప్పాడు. తన కోసం, తన తండ్రి చికిత్స కోసం రూ.6 లక్షల అప్పుఅయిందని దానికి వడ్డీ మరో లక్ష వరకు అయిందని కన్నీరు పెట్టుకున్నాడు. వారి బాధలు విని జగ్గారెడ్డి చలించిపోయాడు. యూట్యూబ్ పెట్టుకుంటానని వికాస్ అనడంతో అప్పటికప్పుడు మంచి స్మార్ట్ ఫోన్ తెప్పించి అతడికి జగ్గారెడ్డి అందించారు. రూ.7.50 లక్షలు నగదు అందించారు. బాగా కష్టపడి చదువుకుని కలెక్టర్‌వు కావాలని, కుటుంబాన్ని బాగా చూసుకోవాలని అందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని జగ్గారెడ్డి ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఇకపై తమ ఇంట్లో జరిగే ప్రతీ కార్యక్రమంలోనూ వికాస్ తో పాటలు పాడించేందుకు పిలిపిస్తానని జగ్గారెడ్డి వికాత్ తల్లికి చెప్పారు. స్వయంగా కారు ఏర్పాటు చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి పంపించారు.

# వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్‌ను సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి పట్టణంలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న హౌసింగ్ బోర్డ్ వైకుంఠధామం యందు అత్యవసరంగా ఏర్పాటు చేయబడుతున్న రోడ్డు పనులను మరియు వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ ను సందర్శించి వెంట ఉన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రెవెన్యూ అధికారుల కు వెంటనే అత్యవసరంగా పునరుద్ధరణ పనులను చేపట్టవలసిందిగా ఆదేశించినారు అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించవలసిందిగా మరియు తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనిఆదేశించినారు ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మున్సిపల్ ఇంజనీర్ శంకర్, వేణు ప్రసాద్, కామారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అంపశయ్య నవీన్, అంతడుపల రమాదేవిలకు పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం

- పురస్కారం అందించిన మంత్రులు తుమ్మల, దుద్దిళ్ళ, జూపల్లి





హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏటా రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య జీవిత సాపల్య పురస్కారాలకు ఈ ఏడాది సాహిత్యం విభాగంలో ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కళారంగంలో అంతడుపల రమాదేవిలకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు రవీంద్ర భారతిలో అట్టహాసంగా అవార్డులను ప్రధానం చేశారు. అవార్డుల ప్రదానోత్సవంలో పొన్నం అశోక్ గౌడ్ స్వాగతం తెలపగా, పొన్నం రవిచంద్ర వందనం సమర్పించారు.

ఎంపిక కమిటీ కన్వీనర్ డా.పొన్నం రవిచంద్ర సారధ్యంలో జ్యూరీ కమిటీలో సీనియర్ పాత్రికేయులు కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, రచయిత్రి అయినంపూడి శ్రీ లక్ష్మీ సభ్యులుగా ఉన్న కమిటీ ఈ వార్డులను ఎంపిక చేసింది. గత మూడు సంవత్సరాలు ఈ అవార్డులను సాహిత్య విభాగంలో నాళేశ్వరం శంకరం, నలిమెలా భాస్కర్, చంద్రబోస్‌లు అందుకోగా కళాకారుల విభాగంలో ఒగ్గు ధర్మయ్య, కామ్రేడ్ విమలక్క, బలగం ఫేమ్ కొమురమ్మ అందుకున్నారు. ఈ సంవత్సరం అంపశయ్య నవీన్,అంతడుపల రమాదేవి లకు ప్రధానం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తాము వ్యవసాయ కుటుంబం నుండి వచ్చామని కరీంనగర్ అవార్డు గ్రహీత అయిన అంపశయ్య నవీన్ ఇంట్లో తానే స్వయంగా పాలు పోసేవాడినని గుర్తు చేసుకున్నారు. గత సంవత్సరం బలగం కొమురవ్వ కి అవార్డు ఇవ్వడం జరిగిందని వారికి ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. పొన్నం సత్తయ్య 15 వ వర్ధంతి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి నివాళులు అర్పించారు. పొన్నం సత్తయ్య గారి కుమారులు రైతు కుటుంబం నుండి వచ్చి తెలంగాణ ప్రాంతంలో నైపుణ్యం ఉన్న అనేక మందిని గుర్తించి వారికి పురస్కారం అందిస్తున్నారని అభినందించారు. పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం అందుకున్న అంపశయ్య నవీన్,రమాదేవి లకు శుభాకంక్షలు తెలిపారు.

భూమి పుత్రుడు పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం కవులు కళాకారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి దూరమైన ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను కాపాడుకోవాలని సూచించారు. పొన్నం సత్తయ్య ఎంతో కాయ కష్టం చేసి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి పిల్లలను ప్రయోజకులను చేశారని ,పొన్నం ప్రభాకర్ చిన్న వయసులో రాజకీయాల్లోకి వచ్చి ఈరోజు మంత్రి అయ్యారని ,తెలంగాణ ఉద్యమ సమయంలో అధికార పార్టీ ఎంపీగా ఉండి అధిష్టానాన్ని ధిక్కరించి ఉద్యమాన్ని చేశారని పోరాట యోధులుగా పొన్నం ప్రభాకర్ నిలిచారని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్ షేట్కర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, కార్పొరేషన్ చైర్మన్లు చల్ల నరసింహారెడ్డి, జేరిపాటి జైపాల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి తదితరులు పాల్గొన్నారు.



# టమాటా సాగు లాభాలు బాగు!

- ఎట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ
- ఒక్క రోజుకు 10 వేల సంపాదన పండిస్తున్న రైతు

కోరుట్ల సెప్టెంబర్13 (జనం సాక్షి ): వ్యవసాయం చేయడానికి ఈతరం వాళ్లు అంతగా ఆసక్తి కనబర్చరు ఉన్న రెండు, మూడు ఎకరాల్లో సాగు చేయడం దండగే అనేవాళ్లు ఉన్నారు. అయితే మార్కెట్ అంచనాలను గమనిస్తూ డిమాండ్ తగ్గ పంటలు వేస్తే వ్యవసాయం పండుగే అని నిరూపిస్తున్నాడు. కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ రైతు గంగాధర్,ఆధునికి పద్ధతుల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నాడు.

ప్రత్యామ్నాయ సాగు వైపు చూడాలని ప్రభుత్వం సూచిస్తున్న నేపథ్యంలో అదే బాటలో నడిచి మంచి ఫలితాలు సాధిస్తున్నాడు.తనకున్న 3 ఎకరాల్లో ప్రస్తుతం టమాటసాగు, చిక్కుడుకాయ, బీరకాయ, కాకరకాయ, మిర్చి పంటలు, 25 గుంటల బంతి తోట, పండిస్తున్నాడు. పంటల సాగు కోసం డ్రిప్ విధానంలో మొక్కలకు సరిపడా నీళ్లు అందడంతో నీటి వృథా కూడా ఉండదు. ఇక బెడ్ పద్ధతిని వినియోగించడం వల్ల మొక్కకు గాలి, వెలుతురు సమృద్ధిగా అందడంతో అధిక దిగుబడులకు వస్తాయని తెలిపారు. అత్యాధునిక సేద్యపు పద్ధతులు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు రైతులకు వ్యవసాయాన్ని లాభాసాటిగా మారుస్తున్నారు.

**మంచి డిమాండ్ ఉన్నది!**



నాకున్న పొలంలో టమాట, బీరకాయ, మిర్చి, వంటి కూరగాయలను సాగుచేస్తున్నా. ప్రతి రోజూ కూరగాయలను తెంపి మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తా. తాజాగా ఉండటంతో మంచి ధర కూడా లభిస్తుంది. ప్రస్తుతం ఎకరా పొలంలో టమాట సాగు చేశా. పెట్టుబడి ఒక్క లక్ష రూపాయల ఖర్చు కాగా... ఒక్క రోజుకు మార్కెట్కు టమాటా పంపిస్తే పదివేలు సంపాదన పండిస్తున్న రైతు.

రైతు గంగాధర్, గంభీర్‌పూర్

# సింగరేణి స్థలం.. కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### రామగుండం ఎమ్మార్వోకి వినతిపత్రం



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్‌కి గోదావరిఖని మార్కండే య కాలనీ నడి ఒడ్డున పోచమ్మ మైదానం లాగా కోట్లు విలువ చేసే భూమి కబ్జకు గురైన పట్టించుకునే నాధుడు కరువైనాడు.

మరో పోచమ్మ మైదానం లాగా. 677, సర్వేనెంబర్ కోట్లు విలువ చేసే కార్పొరేషన్ ఆఫీస్ ఆనుకొని. గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు ఆనుకొని. సింగరేణి భూమి కబ్జాదారుల చేతిలో పడి దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకొని కబ్జాకు గురైంది. అప్పటి సింగరేణి అధికారులు, రెవెన్యూ అధికారుల చేతివాటం వలన, దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు. పట్టించుకోని వాస్తవాలు బయటకు తీసి. కోట్లు విలువ చేసే సింగరేణి భూమిని కాపాడాలని.కబ్జాదారులు ఎవరో దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్నది ఎవరో ఆ బడా బాబులను, బయట పెట్టాలి దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలీ, ఎమ్మార్వో రెవెన్యూ అధికారులుతో సర్వే చేయించి దర్యాప్తు చేయించి వాస్తవాలు బయట పెట్టాల్సిందిగా ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఎమ్మార్వో స్పందిస్తూ సర్వే చేయించి వాస్తవాలు బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్ అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిడుగు కృష్ణ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జక్కుల నరహరి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మామిడి వీరేశం అడ్డగుంట మండలం మాజీ ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్ ఓబీసీ మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి అందే రాజ్ కుమార్ బిజెపి నాయకులు తోట రవి కలిశారు.

## కూకట్‌పల్లి స్వాన్ లేక్‌లో రేణు హత్య: నిందితుల అరెస్ట్

కూకట్‌పల్లి : స్వాన్ లేక్‌లో స్టీల్ వ్యాపారి రాకేశ్ భార్య రేణు (50) దారుణ హత్య. జారండ్ నివాసులు రోషన్, హర్ష్‌లను రాంచీలో పోలీసులు పట్టుకుని, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఫతేనగర్‌లో దుకాణం నడిపే రాకేశ్-రేణు దంపతులు కుమారుడు శుభంతో నివసిస్తున్నారు. రోషన్ (9 ఏళ్ల పని) హర్ష్‌ను వంట మనిషిగా చేర్చాడు. రాకేశ్, శుభం దుకాణానికి వెళ్లగా, రేణు ఒంటరిగా ఉండటంతో దాడి. సాయంత్రం 5 గంటలకు ఫోన్ స్పందించక పోవటంతో, 7 గంటలకు రాకేశ్ తలుపు తట్టాడు. ప్లంబర్ సాయంతో చూస్తే.. హాల్ లో కట్టబడి రక్తంలో రేణు. చిత్రహింసలు చేసి, కత్తితో గొంతు కోసి, కుక్కర్‌తో తలపై కొట్టి చంపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి



కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): హిందీ భాష ప్రాచీనమైన దేవనగిరి లిపి నుండి ఆవిర్భవించినదని, హిందీలో ఉన్నటువంటి మాధుర్యాన్ని పరిగణించి ఆ భాషను జాతీయ భాషగా ఏర్పాటు చేయడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు జాతీయ హిందీ దివస్ ను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందీ భాష ద్వారా ఎన్నో అవకాశాలు ఉంటాయని తెలుపుతూ హిందీ భాష మాట్లాడడం వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని, హిందీ భాష ద్వారా మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఈ భాష ద్వారా పలు అవకాశాలను పొందగలుగుతామని వారు అభిప్రాయపడ్డారు. హిందీ భాషలో ఉన్న మాధుర్యం చాలా గొప్పనైనదని ప్రతి ఒక్కరూ హిందీ భాషను అలవాటు చేసుకోవాలని, భావ ప్రసార పద్ధతులను పెంపొందించుకోవచ్చని చెప్పారు. పర్షియన్, అరబిక్, సంస్కృతిలోని అనేక పదాలు హిందీలో ఉన్నాయని అదే విధంగా భారత ఉపఖండంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ భాష ఒకటి అని గుర్తు చేశారు.

మన భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే ముఖ్యమైన భాషలలో హిందీ భాష ఒకటి ఈ కాలంలో హిందీ భాష రావడం చాలా అవసరమని భాష ద్వారా పలు పోటీ పరీక్షలు సైతం విజయాన్ని నమోదు చేయవచ్చని సూచించారు. హిందీ భాష అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థుల్లో హిందీ భాష పట్ల మక్కువ పెంచుతున్న హిందీ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలపించినటువంటి పలు హిందీ రచనలు మంత్రముగ్ధులు చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బడ్జెట్ ఇంటర్, డిగ్రీ కాలేజీలు విలవిల

## 70 శాతం వరకు మూసివేత

- అదేబాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు
- విద్యా వ్యవస్థపై ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ ఎఫెక్ట్
- బకాయిల విడుదలపై ఏకమైన అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు

కోదాడ, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :

ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ దెబ్బకు విద్యా సంస్థలన్నీ మూసివేసే దశకు చేరుకున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో 70% వరకు బడ్జెట్ ఇంటర్, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. అదేబాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రమాదపు అంచనా పడినట్లే. గత 3 సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. ఈ ఏడాదితో కలిపి 10 వేల కోట్ల వరకు అంచనా. కేవలం ఎస్సీ నిధులు 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా పెండింగ్ 60 శాతం వరకు ఉన్నాయి. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కొరకు కాలేజీల వద్ద పడిగాపులు పడుతున్నారు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులలో యాజమాన్యాలు ఉన్నాయి. స్కాలర్షిప్ స్కీమ్ తో పేద, మధ్య తరగతి విద్యార్థులు నాణ్యమైన విద్యను ప్రైవేట్ కాలేజీలలో పొందుతున్నారు. విద్యార్థులు ఆ స్కీమును ఉపయోగించుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో 30 సంవత్సరాల నుండి నడుస్తున్న కాలేజీలు మూతపడ్డాయి. ఉమ్మడి నల్గొండ జిల్లానే తీసుకుంటే డిగ్రీ, ఇంటర్ కాలేజీలకు పెండింగ్ బకాయిలు 200 కోట్లు ఉన్నాయి. వీటిలో టోకెన్స్ వచ్చినవి 150 కోట్ల పై మాటే. చేసేదేమీ లేక 120 డిగ్రీ కాలేజీలు మూసివేశారు. పరిస్థితి ఇలానే ఉంటే భవిష్యత్తులో ప్రైవేట్ కాలేజీల ఉనికి కష్టమే.

> ప్రభుత్వం పెండింగ్ బకాయిల విషయంలో మూడుసార్లు హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకు విడుదల చేయలేదు. 15 నుండి నిరవధిక బంద్ కొనసాగిస్తాం. బకాయిలు విడుదల చేస్తేనే కాలేజీలు నడపడం జరుగుతుంది.
>
> \- ఎం. సైదారావు, ప్రైవేట్ కాలేజీల అసోసియేషన్, రాష్ట్ర నాయకులు



### 15 నుండి కాలేజీలు నిరవధిక బంద్

ఈ నెల 15 నుండి ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యాసంస్థలు బంద్ ప్రకటించాయి. ఏప్రిల్ నెలలో డిగ్రీ యాజమాన్యాలు కళాశాల బంద్ కొనసాగించారు. రాష్ట్రంలో అన్ని కాలేజీలకు తాళాలు కూడా వేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ హామీ మేరకు విరమించుకున్నారు. కానీ నిధులు విడుదల కాకపోవడంతో మరొకమారు బంద్ కు సిద్ధమవుతున్నారు.

# శ్రామిక పీడిత జనస్వరం సురవరం

- సుధాకర్ రెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : కూనంనేని
- ఉద్యమ గొంతుక మూగబోయింది : సంస్మరణ సభలో వక్తలు



ఖమ్మం (జనంసాక్షి) : 60 సంవత్సరాల ప్రజా జీవితంలో సురవరం శ్రామిక, పీడిత జన గొంతుకగా పనిచేశారని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఒక నికార్సయిన కమ్యూనిస్టుగా సుధాకర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగింది. సభకు ముందు సురవరం చిత్ర పటానికి వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభ్యుదయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమ గొంతుకగా సుధాకర్ రెడ్డి పనిచేశారని ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజల కోసమే జీవించిన ఆయన ఎందరికో ఆదర్శమని ఆయన జీవితం ఓ చరిత్ర అయితే ఆయన మరణం ఒక చారిత్రిక ఘట్టమని ఆయన తెలిపారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాన్ని నేటి తరానికి వివరిస్తూ భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణాల కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో శత వసంత ముగింపు సభ నిర్వహిస్తు న్నట్లు కూనంనేని తెలిపారు. లక్షలాది మందితో ఖమ్మం నగరం ఎరుపెక్కనుందని మరో చారిత్రిక ఘట్టానికి ఖమ్మం వేదిక కానుందని కూనంనేని తెలిపారు.

### కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

సురవరం మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. సుధాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు చట్ట సభలలో ఉండి పలు చట్టాలను తీసుకు రావడానికి కారణమయ్యారని, ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల వెనక కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది మరుపురానిదన్నారు. సభలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, సిసిపి బాధ్యులు, ప్రముఖ వైద్యులు రవీంద్ర నాథ్, సిపిఐ (ఎంఎల్) మాసలైన్ జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్, సిసిపి బాధ్యులు రవిమారుత్, బిఎల్ నాయకులు పోట్ల మాధవరావు, ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వడ్డె నారాయణరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 సెప్టెంబర్ 2025

# 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

- ప్రహరీతోపాటు లోపల వేసిన షెడ్డుల తొలగింపు
- శంషాబాద్‌లో 12 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్
- ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ పనిచేస్తోంది. ఈ బాధ్యతను హైడ్రాకు అప్పగించిన ప్రభుత్వం, నగరంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూముల కోసం జల్లెడ పడుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే వందలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో 500 కోట్ల రూపాయల విలువైన 12 ఎకరాల భూమిని శనివారం స్వాధీనం చేసుకుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించింది. చుట్టూ నిర్మించిన ప్రహరీని, లోపల ఉన్న షెడ్డులను తొలగించింది.

## 12 ఎకరాల భూమి స్వాధీనం

ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం 2011 లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఓ నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తోంది. ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడం తో స్థానికులు హైడ్రాకు ఫోటోలను పంపించారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ.. అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా యిదే సమయంలో హైడ్రాకు ఫిర్యాదు చేసారు. యిలా స్థానికులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు వారు యిచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

## శంషాబాద్‌లో పైగా భూములు లేవు

శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను యిక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు పేర్కొన్నారు. అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్ పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక... శంషాబాద్ మండలం శాతం రాయ్ గ్రామంలో ఉన్న 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఈ 12 ఎకరాలలో ఒక ఎకరం పరిధిలో వున్న కొన్ని నివాసాలు, ఒక దేవాలయం, మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డు పెట్టింది.

# పెద్దధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

## రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- రైతులకు పార్టీ అండదండలు ఉంటాయి
- రైతులెవ్వరు భయపడాల్సిన అవసరం లేదు
- గద్వాల గర్జన సభలో కేటీఆర్ వెల్లడి



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద దన్వాడ గ్రామంలో ఇత్తనాల కంపెనీని రద్దు చేయాలని కేటీఆర్ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో శనివారము గద్వాల గర్జన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా దివాల్పూర్ లో ఏ విధంగా విత్తనాలు కంపెనీని రద్దు చేశారో అదేవిధంగా పెద్ద ధన్వాడ ఇత్తనాలు కంపెనీని రద్దు చేయాలని కంపెనీకి ఇచ్చిన లైసెన్స్ రద్దుచేసి అక్కడ ఉన్న రైతులను కాపాడాలని, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నాన్ బేలబుల్ కింద కేసులు పెట్టి 15 రోజులు జైలుకు పంపిన ఘనత వారిదేనని, రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి , ఫ్యాక్టరీ లైసెన్స్ ను రద్దు చేయాలని, రైతులకు ఇబ్బంది కలిగించిన బిఆర్ఎస్ పార్టీ,ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తోపాటు తమ పార్టీ రైతుల వెంట ఉంటారని రైతులెవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రైతుల వెంట మేముంటామని ఈ సందర్భంగా కేటీఆర్ పెద్ద దన్వాడ తోపాటు 14 గ్రామాల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు ఇత్తనాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు జయరాం రెడ్డి, నర్సింలు కేటీఆర్ కు వినతి పత్రం అందజేశారు.

# యూరియా లేదని గడ్డి మందు తాగిన రైతు

- ఎర్ర పడిన పైరు.. కుంగిన రైతు గుండె

**కొత్తగూడ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బూరుగుగుంపు కు చెందిన మల్లెల నరసయ్య అనే రైతు వ్యవసాయం సాగు చేశారు. సరైన సమయానికి పంటకు యూరియా వెయ్యాలని మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగళ్లపల్లి కి కొత్తగూడ సబ్ సెంటర్ కి తిరిగి తిరిగి దొరకటం లేదని చివరికి పంట ఎర్రబడుతుందని వ్యవసాయం పొలం దగ్గరికి వెళ్లి ఈసారి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి కూడా రాదు అని మనస్థాపంతో గడ్డి మందు తాగడం తో హుటా హుటిన అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది.మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# కారు దోపిడీ కేసులో ఏడుగురు అరెస్ట్

- కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్13 (జనంసాక్షి) :** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్–పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

# విద్యకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై జాతీయ స్థాయి అవగాహన సదస్సు
- హాజరైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై జాతీయ స్థాయి అవగాహన సదస్సు జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ సాంఘిక సంక్షేమ విద్యసంస్థల శాఖ కార్యదర్శి సీతాలక్ష్మీ తదితరులు హాజరయ్యారు ఈసదస్సుకు హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విలువైన సమాచారాన్ని అందించారు చాట్ బాట్ ను ప్రారంభించారు అనంతరం మంత్రి మాట్లాడుతూవిద్యా వ్యవస్థలో ఉన్న పోటీకి తగ్గట్టు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్దేశంతో విద్యా వ్యవస్థలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ను ప్రవేశపెడుతున్నామన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గం లో ఒక్కో నియోజకవర్గానికి 200 కోట్ల వ్యయంతో 25 ఎకరాల్లో ఇంటిగ్రెటెడ్ పాఠశాలాలను స్థాపిస్తున్నామన్నారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. గురుకులాల్లో ఉపాధ్యాయులకు, సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేశామన్నారు. జేపీ దర్గాలో అభివృద్ధి పనులకు 8 కోట్ల రూపాయల నిధులను అందజేస్తామన్నారు. రాష్ట్రం లో ఖజానా ఎంత ఇబ్బంది ఉన్నా విద్యకు అన్ని రకాల వసతులు, అనుమతులు కల్పిస్తామన్న సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తర ప్రదేశ్ చేప ఎల్‌ఎండీకి చేరింది!



**కరీంనగర్, సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్‌కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ- చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్‌లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన చేపగా పలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

# బాలునితో బ్యాంక్‌లో చోరీ

- సిసి ఫుటేజీ ఆధారంగా గుర్తింపు



**నిజామాబాద్, సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** చిన్న పిల్లలను ఉపయోగించుకుని నేరాలు చేయించే వ్యక్తులను మనం సినిమాల్లో చూస్తుంటాం. చిన్న పిల్లలకు ఒక పని అప్పజెప్పి వెనకాల నుంచి గమనిస్తూ ఉంటారు కేటుగాళ్లు. దీనిలో అసలు విషయం ఏంటంటే.. ఆ బాలుడు నేరం చేసేటప్పుడు దొరికిపోయినా గమనిస్తున్న వాడు మాత్రం పరార్ అయిపోవచ్చు. ఒకవేళ బాలుడే పట్టుబడి మైనర్ అయితే.. జైలు శిక్షకు బదులుగా జ్యువైనల్ హోమ్‌కి పంపిస్తారనే విషయం నిందితులకు బాగా తెలుసు. ఇదే అదునుగా చిన్నారులతో నేరాలు చేయించే అనేక సీన్లు సినిమాల్లో దర్శనమిస్తుంటాయి. తాజాగా అలాంటి ఘటనే ఒకటి బోధన్‌లో వెలుగు చూసింది. నిజామాబాద్ జిల్లా బోధన్ భారతీయ స్టేట్ బ్యాంకులో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 8వ తేదీన బ్యాంకులో రూ.5లక్షలు చోరీకి గురైనట్లు- బ్యాంక్ అధికారి నాగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో సీసీ ఫుటేజీలను పరిశీలించగా.. ఓ 12 ఏళ్ల బాలుడు క్యాష్ కౌంటర్ వైపు వెళ్లి చోరీ చేసినట్లు గుర్తించారు. బాలుడు చోరీ చేసే సమయంలో మరో ఇద్దరు అతనికి సహకరించినట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. అన్ని కోణాల్లో విచారణ జరిపి నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు.

# రియల్టర్ శ్రీకాంత్‌రెడ్డి హత్యకేసులో సంచలన విషయాలు

- ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో తేడాలతోనే హత్య
- మీడియాకు వివరించిన కుషాయిగూడ పోలీసులు



**హైదరాబాద్, సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్‌కు చెందిన డానియల్, ధన్‌రాజ్‌లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు . వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్లు- ఉన్నాయి. భోగారంలో ఓ భూమి విషయంపై శ్రీకాంత్ రెడ్డి డీల్ చేస్తున్నాడు. అందులో సహాయం చేసినందుకు డానియల్, ధన్‌రాజ్‌కు ఒక్కొక్కరికి రూ. కోటి ఇస్తానని ఆయన హామీ ఇచ్చాడు. కానీ డబ్బు ఇవ్వకుండా జాప్యం చేశాడు శ్రీకాంత్ రెడ్డి. ఆయనను తొలగించి ల్యాండ్ సెటిల్‌మెంట్‌ను చేసి డబ్బులు తామే తీసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. గతంలో ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో పనిలో నుంచి తీసేశాడు శ్రీకాంత్ రెడ్డి. అయితే, మళ్లీ తిరిగి కొద్దిరోజుల క్రితమే ధనరాజును పనిలో చేర్చుకున్నాడు శ్రీకాంత్ రెడ్డి. వ్యక్తిగత గొడవలు, ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో కక్ష పెంచుకున్నాడు ధనరాజ్. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డిని నిందితులు హత్య చేసినట్లు కుషాయిగూడ పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్

పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

బీఎన్‌ఐ అతిపెద్ద ఎంఎస్‌ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇది ఎంఎస్‌ఎంఈలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్‌ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్‌ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ ఎక్స్‌పోను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

# ధర్మకర్తలను నియమించారు.. నాకు సమాచారం ఇవ్వరా?

- ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు
- కొండాసురేఖ- నాయిని మధ్య మళ్లీ విభేదాలు



**వరంగల్, సెప్టెంబర్13 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# పహల్గాం దాడిని అప్పడే మరిచారా?

- పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితోపాటు, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉందదాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

# పాలమూరు రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోబోం : నాగం

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు13 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టి నల్లగొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసేందుకు పూనుకుంటే పార్టీలకతీతంగా ఉద్యమిస్తానని హెచ్చరించారు. అందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటు-న్నదని నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలు మానుకోకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370